20 పేజీలు సంపుటి 4 సంచిక 3 (17వ సం॥ ప్రచురణ) పక్ష పత్రిక 1-11-73 75 పైసలు

కాగడా

కృష్ణమహర్దశలో మరో రసవద్ఘట్టం మల్లిగాడు: శతదినోత్సవాలు: అక్కినేని కొత్త నిర్వచనాలు పరకాయప్రవేశం: మంచీచెడూ: మాటామంతీ నిష్పూరవ్వాలు: తారలు తీరులు: తాజా వార్తలు: తొడలే తప్ప ముఖాలు చూపని వర్ధమానతారలు

Bakka Appa Rao



రామారావుకు హెచ్చరిక!



కనిపిస్తున్న ఎత్తుపల్లాలకు కొత్తలెవరూ చెప్పక్కర్లేదు. కనిపిస్తూనే వున్నాయి. తాటాకు దూర్చినా జాకెట్టు బద్దలౌతుంది. రాగాపోగా ఆ చెయ్యెత్తి చూపిస్తున్న కొత్తలేమిటి దేన్ని గురించి అన్నదే మనం చెప్పలేం! అతిశయోక్తిగా కనుపించినా ఆ సూచనలో సత్యమెంతో విజయా వారి 'గంగ - మంగ'లో తేల్చుకోవచ్చు ప్రేక్షకులు!

అల్లూరి సీతారామరాజు వీరవిప్లవగాధను తెరకెక్కిస్తానని ఎన్. టి. రామారావు దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రజల్ని ఊరిస్తూ వచ్చారు. అలాటి సాహసం ఆయనే చేయాలి ఆయనే చేస్తాడు అనిపించుకుని చప్పట్లు కొట్టించుకుంటూ వచ్చారు యింతకాలమూ. కాగడా శర్మ రాజమండ్రిలో చదువుకుంటున్న రోజుల్నుంచీ ప్రారంభమైన యీ 'సాహసిక దబ్బా'కు యిప్పటివరకూ ముక్తీ మోక్షం లేదు. ఇంక ఆయన ఆ సబ్జక్టు తియ్యరు అనీ తల్లాపెళ్ళామాలకూ కోడలు దిద్దిన కాపురాలకూ అలవాటుపడిపోయిన ఆ బాక్సాఫీసునుంచి యింక సీతారామరాజు వంటి అభ్యుదయ గాధలకు అవకాశం లేదనీ నిర్ణయించుకున్నారు ప్రేక్షకులు. ప్రబోధాత్మక చిత్రాలు తీసి ప్రయోజనం లేదనీ తోడుదొంగలువంటి సినిమాలు తీసి చేతులు కాల్చుకున్నామనీ అనేకసార్లు వేదికలమీద ఆయనే గోడుపడ్డారు. పైగా ప్రజలు మెచ్చిందే కళ అనీ, బాగా డబ్బు తెచ్చిన చిత్రాలే గొప్ప చిత్రాలనీ ఆయన యిటీవల అనేకసార్లు గొంతెత్తి అరవడమూ సాటినటులు సముచితంగా అక్కడికక్కడే ఖండించడంకూడా పాఠకులెరిగిన సమాచారమే. ఒకటి ఒకటిన్నర సంవత్సరాల క్రితం 'విజయ చిత్ర'లో ఆయన పాఠకులకు సమాధానంగా యిప్పట్లో సీతారామరాజు నిర్మాణం తన దృష్టి పథంలో లేదనికూడా సెలవిచ్చారు. సీతారామరాజులో జయప్రదం కాగల కధ లేదనీ ఐడియాలజీకిపోయి ప్రస్తుతం చేతులు కాల్చుకోదలచుకోలేదనీ కూడా ఆయన ఆదే సంచికలో బాహాటంగా సెలవిచ్చారు. ఇంక ఆయన సీతారామరాజుకు గుడ్‌బై కొట్టేసినట్టే అన్న ధ్వని అందులో సంపూర్ణంగా ధ్వనించింది. అంతవరకూ ఆయనే ఆ సబ్జక్టు తీస్తారన్న నమ్మకంతో ఆయన పెద్దరికాన్ని గౌరవించి తమకునిర్మించాలన్న ఆశవున్నప్పటికీ అలాటి ఆశల జోలికి పోకుండా కూర్చున్న కొంతమంది సాహసిక నిర్మాతలకు ఆయన ప్రవచనాలు కొంత సంతోషాన్నీ కొంత విచారాన్నీ కూడా కలిగించాయి. ఆయన మానుకున్నారు గనుక తాము తీసుకోవచ్చునన్నది సంతోషం. ఇంతగా యిన్ని లక్షలు సంపాదించికూడా ఏవో కొన్ని లక్షలు చేతులు కాల్చుకోవలసివస్తుందన్న అనుమానంతో ఆ ప్రయత్నాన్ని మానుకున్నాడన్నది విచారం. నిజానికి ఆయన సీతారామరాజును మానుకోవడం విచారం కంటె సంతోషానికేఎక్కువగాకారణమైంది చిత్రపరిశ్రమలో. సీతారామరాజుగా ఆయన నప్పడన్న విమర్శలు పరిశ్రమలో దాదాపు రెండు దశాబ్దాలుగా వినవస్తూనేవున్నాయి. ఫరవాలేదు పనికొస్తాడన్నవాళ్లుకూడాలేకపోలేదు. ఏది ఏమైనా ఆయన ఆప్రయత్నం మానుకున్నాడన్న వార్త వినబడగానే డి. ఎల్. లాంటి ఉత్సాహవంతులకు వేడి పుట్టింది, ఆవేశం రగిలింది. శ్రీ. డియల్ సీతారామరాజును ఎనౌన్స్‌చేశారు. శ్రీ రామారావు ఆమోదంతోనే తాను తీస్తున్నానని ఎనౌన్స్‌చేశారా లేక ఆయన్ను సంప్రదించకుండానే ఎనౌన్స్ చేశారా అన్నది అప్రస్తుతం. డి.యల్. ఆ సాహసిక చిత్రానికి పూనుకున్నారనగానే మద్రాసులోని పాత్రికేయులు "వీకె" హోటల్‌లో ఆయన్ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు కూడా. అప్పటికీ శ్రీ రామారావు డి. ఎల్. గార్ని పిలిచి మీరు తియ్యవద్దు నేను తీస్తున్నాను అన్న జాడ కనుపించలేదు. డి. ఎల్‌గారు తీసినా తియ్యకపోయినా నేను సీతారామరాజు తీస్తున్నాను స్క్రిప్టు పనికూడా పూర్తయిపోయింది అంటూ శ్రీ శేఖర్‌బాబు (జ్యోతి పిక్చర్సు) ముందుకు దూకారు. ఈయన కొంత పబ్లిసిటీకూడా చేసుకున్నారు. అప్పటికీ శ్రీ రామారావు నోరెత్తి నేను తీస్తున్నాను అనడం ఎక్కడా వినిపించలేదు. ఈలోగా ఆంధ్రోద్యమం, కృష్ణవీరవిహారం, హీరోలకూ కృష్ణకూ వ్యత్యాసాలూ, తర్వాత సర్దుబాట్లూ, ఆ తర్వాత కృష్ణతీసిన దేవుడు చేసిన మనుషుల్లో రామారావు నటించడానికి ఒప్పుకోవడం, ఆ చిత్రం అఖండ విజయం సాధించడం అన్ని జరిగిపోయాయి. అనేకానేకలక్షలు దేవుడుచేసిన మనుషులు వంటి సిల్లీ కధలమీద చల్లడానికి బదులు ఆ డబ్బుతో శాశ్వతమైన పేరు ప్రఖ్యాతులు తేగల ఏ చారిత్ర్యక చిత్రాన్నో నిర్మిస్తే ఎంత బాగుండేది అని పత్రికలు—ముఖ్యంగా కాగడా వ్యాఖ్యానించడం కృష్ణలో అటువంటి తృష్ణకు దారితీసింది. 'అయితే గోనగన్నారెడ్డి తీద్దాం కధనం ఆలోచించండి' అన్నాడు కాగడా శర్మతో కార్లో వెడుతూ. ఆ సాహసిక నిర్ణయానికీ తక్షణనిర్ణయానికీ కృష్ణను శర్మ మనసారా అభినందించాడు. కాని యీలోగా 'పెద్దలు మారాలి' సందర్భంగా డి. ఎల్. గారు కృష్ణను కలుసుకోవడం సందర్భంగా డి. ఎల్. గారు తీద్దామనుకున్న సీతారామరాజును తాను తియ్యడానికి నిర్ణయించుకున్నాడు కృష్ణ. ఇది మరీ సముచిత నిర్ణయం అన్నారు పరిశ్రమలోని అనేకమంది కృష్ణను అభినందిస్తూ. కృష్ణ అనుకోవడమేమిటి రెండుమూడు పాటలు కూడా రికార్డయిపోవడమేమిటి—అన్నీ అనూహ్యంగా జరిగిపోయాయి. శ్రీ డి. ఎల్. ఒక ప్రత్యేక సమావేశంలో పత్రికలవారి ఎదుట కృష్ణను పూలమాలవేసి అభినందించడం కూడా జరిగింది. డి.ఎల్. తీస్తానన్నప్పుడూ శేఖర్‌బాబు ప్రకటించినప్పుడూ కిమ్మనకుండావూరుకున్నఎన్. టి. రామారావులో ఆసబ్జక్టు కృష్ణతీస్తాడనగానే వేడిపుట్టడం అనేకమందిని విభ్రాంతుల్ని చేసింది. 'నేను తియ్యదల్చుకున్న సబ్జక్టు మీరెవరు తియ్యడానికి?' అంటూ యిప్పుడు వీధిని పడ్డాడాయన! ఆ సబ్జక్టు నేను తియ్యకపోతే నా అభిమానుల దృష్టిలో నా స్థితి ఏమిటి? అనికూడా గోడుపడ్డారట ఆయన. ఇంతకాలంగా తియ్యద్దన్నారా అభిమానులు? ఇప్పుడు కృష్ణ తీస్తున్నాను అనేసరికి వూడిపడ్డారా దేశభక్తితో? అని ప్రశ్నించే వాళ్ళకి రామారావు జవాబేమిటో తెలియదు! అభిమానులన్నది తనకే లేరనీ కృష్ణకూ, శోభన్‌బాబుకూ కూడా వున్నారనీ ఆయన గుర్తించాలి. ఇంత ప్రయత్నం చేసి యింతఖర్చు పెట్టుకుని

(తరువాయి 3 వ పేజీలో)

తారలతీరులు శృంగారంలో జేళ్ళ పాకం!



"వాడే-వీడు" సినిమాలో ఎన్. టి. రామారావు మంజుల ఒక బస్సులో ప్రయాణంచేస్తారు. బస్సు మధ్యలో చెడిపోతుంది. వాళ్ళిద్దరూ రాత్రివేళ పనిమాలా ఆ బస్సు దిగి కాలవదాటి ఆవతలిగట్టుకు వెళ్లే ప్రయత్నం చేస్తారు. మధ్యలో యిద్దరూ తడిసిపోతారు. గుడ్డలు విప్పి ఆరవేసుకుంటారు. పాపం రామారావు ఒళ్ళు తెలియకుండా నిద్రపోతాడు. ఆడది కనుక మంజుల ఆదమరచి నిద్రపోదు. బయలుదేరేవేళకు ఆ ప్రదేశం చేరుకుంటుంది. వెళ్లేటప్పుడు తన గుడ్డలతోబాటు రామారావు గుడ్డలు కూడా తీసుకుపోతుంది. మన సెన్సారు వాళ్లు అభ్యంతరం పెడతారని కాని లేకపోతే రామారావు అండర్‌వేరు కూడా విప్పి తీసుకుపోయేదే! లాస్టుటాంగో చూపిన ఖ్యాతైనా యోగానంద్‌కు దక్కేది!

రామారావును తారకరామునిగా కొలిచే వారికా విశ్వరూప సాక్షాత్కారంతో జన్మ చరితార్థమై పోయియుండేది! నర్రారామ బ్రహ్మం వచ్చే డబ్బు ఏంచేసుకోవాలో తెలియక తికమక పడిపోయేవాడు!

నరసరాజుగారు అంత రసపట్టుగల సన్నివేశం ఆంధ్రులకు చూచే అవకాశం లేకుండా చేసినందుకు ఎవరూ క్షమించరు!

వి. బి. రాజేంద్రప్రసాద్, ఆదుర్తి సుబ్బారావు, వి. మధుసూదనరావు ఆర్టిస్టు

మాగావు రామన్

లను పోషించడంలో అగ్రగణ్యులు. అయితే వారికీ రాజ్‌కపూర్‌కూ గల తేడా ఒక్కటే. రాజ్‌కపూర్ నవనవలాడే ఒక కన్యను, చిదిమిన పాల్లారు చెక్కుటద్దాల వంటి బుగ్గలుకల చిన్నవాడిని కేరింతలు కొట్టేట్టుచేస్తాడు. మనవాళ్లు ఒడుపులు తెలిసిన పోటుగాడి శృంగారకేళిని చిత్రీకరించి చూపుతారు. అదే తేడా!

ప్రమీలతోనూ లక్ష్మితోనూ వాణిశ్రీ

(తరువాయి 4 వ పేజీలో)

నడుంపట్టు ఉడుంపట్టు లాంటిది. అందునా పట్టింది రామారావు. నడుం విరక్కుండా చూసుకున్నంతవరకే యీ పట్టులో ప్రయోజనం వుంటుంది. జాకెట్టు చింపనంతవరకూ రామారావు నిర్మాతకు మిగిలిన ఎస్సెట్సును కాపాడినట్టే లెఖ! 'వాడేవీడు'లో వయస్సు మీరినవాళ్లు కుర్రపిల్లల్ని ఎలాంటి పట్టుపట్లాలో ఆ సూత్రాలన్నీ పొందపరచబడ్డాయి

సీతారామరాజు పోటాపోటీలుగా తియ్యండి! ఎవరి ప్రజ్ఞ ఎంతో తెలుస్తుంది!!

(2 వ పేజీ తరువాయి)

యిన్ని పాటలు రికార్డింగ్ చేసుకుని కూర్చున్న కృష్ణ యిప్పుడు రామారావు కోసం ఆ చిత్రం తియ్యడం మానుకుంటే కృష్ణ అభిమానులు అతణ్ని ఏమనుకుంటారట? కృష్ణ నిర్మాతల దృష్టిలో కృష్ణ బ్రతుకేమిటి? కృష్ణ ఖర్చు చేసిన డబ్బుకు పరిహారం ఎవరిస్తారు? అన్న విషయాలు రామారావు తర్కించుకున్నట్టు లేదు. తను ఏదనుకుంటే అది జరిగే రోజులు తగ్గాయని రామారావు యిప్పటికైనా గ్రహించాలి. సాహసికంగా ముందుకు ఉరికే యీ కొత్త కుర్రాళ్లని అభినందించి ఆశీర్వదించడానికి బదులు కాళ్ళ క్రింద దొలిచి పారేసి వారి ప్రయత్నాల్ని పతనం చెయ్యబూనుకోవడం రామారావు వంటి పెద్దలకు తగదు. ఒకప్పుడు శ్రీ రామారావు కాగడా శర్మ

కొలను బ్రహ్మనందరావులతో ముచ్చటిస్తూ తన చిత్రాలకూ వాటి నిర్ణయాలకూ కారకుడు తన తమ్ముడు శ్రీ త్రివిక్రమరావే ననీ, ఆయా చిత్రాలనిర్మాణ వ్యవహారాలతో తనకే సంబంధమూ లేదనీ వాదించారు. ఇప్పుడు ఆ వాదం ప్రకారమే మాట్లాడవలసివస్తే సీతారామరాజు నిర్మాతలు కృష్ణ సోదరులేగాని కృష్ణ కాదు. ఈ వాదాన్ని తాను ఆమోదిస్తే యీ చిత్రం తియ్యడానికి మీరెవరు? అని కృష్ణనుగాని ఆయన సోదరుల్నిగాని రామారావు హెచ్చరించడంలో అర్థం కనబడదు. రామారావు తను 'విప్లవవీరుడు సీతారామరాజు' అని ఆ కథను ఛాంబర్‌లో రిజిష్టరు చేసుకుని వుండచ్చు. ఇప్పుడు పోటీగా తను అదే చిత్రం తీస్తానని ఆయన అన్నా ఎవరికీ అభ్యంతరం వుండదు. ఎవరు బాగా తీస్తారో ఎవరెంతగా ప్రజలమన్ననలకు పాత్రులౌతారో యీపోటీలో తేలిపోతుంది. కృష్ణ ప్రయత్నాన్ని నిరోధించకుండా తనుకూడా సీతారామరాజే తీసి విడుదల చేసుకోగల రోజున యీ రెండు చిత్రాలూ కూడా ప్రజల్ని ఉత్సాహవంతుల్నిచేసి పోటీ చూడాలన్న కుతూహలంతో ధియేటర్లకు నడిపిస్తాయే తప్ప ఎవరికీ యిబ్బంది ఏర్పడదు. కనుక యీ ఉత్సాహాన్నీ ఆవేశాన్నీ రామారావుగారు కళకు చెందిన పోటీగా తీసుకుని నడుం బిగించాలే తప్ప కృష్ణ ఏదో పాపులారిటీ సాధించేసుకుంటాడని విచారించడంగాని అడ్డుపడడంగాని తగదు. పోటీ అన్నది వ్యక్తిగతంగా వుండకూడదే గాని కళపరంగా ప్రబోధాత్మకాలపరంగా వుండచ్చు. ఇన్నాళ్ళకి ఒక కుర్రవాడికీ ఒక పెద్దవ్యక్తికీ ఏర్పడ్డ కళా సందర్భమైన యీ పోటీని ప్రతివాడూ హర్షిస్తాడు. అది కాదనుకుంటే నష్టం వస్తుందన్న భయంవుంటే రామారావుగారు ఆ ప్రయత్నాన్ని విరమించుకోవడంకూడా సముచితమే. అంతేగాని యిరవై సంవత్సరాలనుంచి నేను తీస్తాను నేను తీస్తాను అన్న ప్రకటనలు చేస్తూ తను తియ్యని కారణంగా మరొకరు రంగంలోకి దూకితే వెనుక్కులాగాలనుకోవడం భావ్యంకాదు. సబబూకాదు. ఆయన కృష్ణను ఆశీర్వదించడమే న్యాయం, ధర్మం!!

పాతవాళ్ళ మూలుగులు

(3 వ పేజీ తరువాయి)

తోనూ మంజులతోనూ లతతోనూ సరదాలాడుతూంటే చూచేందుకు వెగటనిపించదు. కాని చంద్రకళతోనూ శారదతోనూ జయంతితోనూ కూడా అదే పోకడలు పోతే కొంచెం ఎబ్బెట్టుగానే వుంటుంది. కాని మన ఆర్టిస్టులు ఆ విచక్షణ కనపరచరు—

ఈ మధ్య జమునతో అటువంటి సమస్యే ఉత్పన్నమయింది. ఒక స్థితికి చేరుకున్న తరువాత నటి శృంగార నాయికగానే కనబడాలనుకోవడం శుద్ధ తప్పు! ప్రజలు తనను వేరే దృష్టితో చూస్తున్నారనుకున్నప్పుడు అందుకు తగ్గ పాత్రలలోనే నటించాలి. నాగేశ్వరరావుతో కథానాయికగా నటించిన అంజలీదేవి ఆయనకు తల్లిగా నటించింది! భక్త తుకారాంలో ఆయనకే తిరిగి భార్యగా నటించింది. ప్రేక్షకులు చూడకపోలేదు. అయితే అంజలీదేవికీ నాగేశ్వరరావుకూ ప్రణయ ఘట్టాలు లేకుండా పోయాయి కనుక ప్రజలు ఏవగించుకోలేదని మనం భాష్యం చెప్పకోవాలి.

"ఇల్లరికం" చిత్రంలో జమున వెంట నాగేశ్వరరావు ఓహో వాలు కనుల దానా మయూరీ హంస నడకదానా అని వెంటబడ్డాడు. ఎప్పటి ఇల్లరికం! ఆ తరువాత నాగేశ్వరరావు ఎంత మందినో మార్చాడు. 'అంవాల రాముడు'లో నటించిన లతకు జమునకు ఎంత వ్యత్యాసమున్నది వయస్సులో? అయినా జమున కృష్ణతోనూ, రామకృష్ణతోనూ కృష్ణంరాజుతోనూ శోభన్‌బాబుతోనూ ప్రణయ సన్నివేశాలలోనూ శృంగార సన్నివేశాలలోనూ పాల్గొనడం విజ్ఞతగల వారెవరూ హర్షించలేరు. అందుకేనేమో 'పసిహృదయాలు'లో జమున తనను చేసుకుంటానన్నా ఛీకొట్టి రామకృష్ణతో వివాహం జరిపించాడు!

జమున శరీరాకృతిలో కాని సొగసులో కాని ముఖంలోని వర్చస్సులో కాని ఎవరూ లోపాలెన్న లేకపోవచ్చు. ఆమె వవ్వు యింకా గిలిగింతలు పెట్టేట్లుగానే కానరావచ్చు. కాని ప్రేక్షకులు జమునను చూచే దృష్టిలో మార్పు వచ్చింది.

'అమాయకుడు' చిత్రంలో కృష్ణ నటించినప్పుడు జమునకు కృష్ణ దీటైన వాడా అని ఎవరూ ఆలోచించలేదు. ఇప్పుడు ఆలోచిస్తారు. ఈ రోజున కృష్ణ యువక లోకాన్ని ఉత్తేజ పరుస్తూన్న నాయకుడు. యౌవ్వనం తొంగి చూచే కన్నె పిల్లల తలల్లో తేలియాడుతున్న నాయకుడు. అతని కండ పుష్టినీ కండర పుష్టిని మగ సిరినీ గురించి ఊహించుకుంటూ పరవశమందిపోయే ప్రేక్షక లోకపుమద్దత్తు వున్నది కనుకే కృష్ణ చిత్రాల కంత ఆదాయం వస్తున్నది. అటువంటి కృష్ణతో జమున శృంగార సన్నివేశాలలో పాల్గొంటే ఆమెను పెద్దగా ఎంచుకునే ప్రజానీకానికి ఎలా వుంటుంది? ఏ అనుభూతి కలుగుతుంది!!

'బంగారు తల్లి' చిత్రంలో కృష్ణంరాజు శోభన్‌బాబు జమునకు బిడ్డలుగా నటించారు. ఆ తరువాత అనేక బరువైన పాత్రలను పోషించి జమున ప్రేక్షకుల దృష్టిలో ప్రాజ్ఞురాలనీ అతిశయవంతురాలనీ ఒక అభిప్రాయ మేర్పడేట్టు చేసుకున్నది. ఆమె నవతరం యువకులతో శృంగార నాయికగా నటించడం ప్రేక్షకులకు ఆమోదకరం కాకపోవచ్చు. ఈ మధ్య విడుదలైన స్నేహబంధం మమత పసిహృదయాలు ఆ సత్యాన్నే నిరూపించాయి.

జమున గీర్వాణంగల యువతియన్నది ఎవరూ కాదనరు. ఆ గీర్వాణం భానుమతికీ యున్నది.

వీరుభయులు కథలో పాత్రలనుద్దేశించి కూడా ఆ విదిలింపు గీర్వాణం కనబరుస్తారు. అందువల్ల పాత్రలు ఖూనీ అయిపోయి సన్నివేశం రసాభాస అయిపోతుంది. 'విచిత్ర వివాహం'లో భానుమతి చిత్రంలో పాత్రగా తాను మెలగకుండా భానుమతిగా తన వ్యక్తిత్వాన్నే ప్రదర్శించుకునే ప్రయత్నం చేసింది.



నిర్మాత రామబ్రహ్మంగారు తన బాక్సాఫీసు ఆ జాకెట్టులోనే వుందనుకొని వుండవచ్చు. నిజానికా మెత్త మెత్తని ఎత్తుల్లో ఎంత పెద్ద బాక్సాఫీసైనా యిముడుతుంది. ఎంత పైట తీసిపారేసినా చిట్టచివరికి చీరేవిప్పి అవతల పారేయించినా యీమధ్య కొన్ని చిత్రాలు అంతగా హిట్ కావడంలేదు. 'వాడేవీడు' యింతింత సరుకుండికూడా ఎందుకంతంతగా పోతోందన్నది మనం చెప్పగలిగిన సమస్య కాదు;

అంతకు ముందు ఆమె తీసిన 'అంతా మన మంచికే'లో ఆ వ్యక్తిత్వం ప్రదర్శించుకోవడం ఒక కొత్త పోకడగా కనబడింది ప్రేక్షకులకు. అది శృతి మించేసరికి ఛీ కొట్టారు!

జమునతో వచ్చిన చిక్కల్లా రామారావు నాగేశ్వరరావు యింకా శృంగార నాయకులుగా వారిని ప్రజలు ఆమోదిస్తున్నప్పుడు తనను కన్యగా ఎందుకు అంగీకరించరా యని!

నటుడికి కాని నటీమణికి కాని అధిక్యత ధరించే పాత్రలను మెప్పించడంవల్ల వస్తుంది తప్పితే వయస్సు తక్కువైన పాత్రలు ధరిస్తే వస్తుదనుకోవడం వెర్రితనం!

సినీమాలు ప్రేక్షకులను భ్రాంతిలో ముంచుతాయి. ఆ భ్రాంతిని కలిగించుటలో ఆర్టిస్టులు కృత కృత్యులు కాకపోతేనే అభాసవుతుంది.

జమున కాని, భానుమతికాని, మరే ఆర్టిష్టయినాగాని పాత్రకు రూప కల్పన చేయుటలో ఆ పాత్ర స్వభావం ప్రతిఫలించేట్లు చేయుటయే పరమావధిగా భావించాలి! అందుకే జమున పరిస్థితుల మార్పును గుర్తించి తన గౌరవ ప్రపత్తులకు భంగం కలుగని విధంగా మెలగుకోవాలని హెచ్చరించేది!

ఏరియాల వ్యాపారస్తులకు హెచ్చరిక!

ఈ మధ్య ఆంధ్ర దేశంలో జిల్లాల వారీగా సినిమాలు కొనుక్కుని వ్యాపారం చేసుకుందామని చాలా మంది ముందుకు వచ్చారు. అలా కొనుక్కున్న వాళ్ళని విడుదలైన కొన్ని చిత్రాలు విశేషంగా దెబ్బ తీశాయి. ఏరియాలు అమ్ముడు పోతాయిగదా అన్న ధైర్యంతో సరైన డిస్ట్రిబ్యూటర్ని చూసుకోకుండా సినిమాలు మొదలు పెట్టేస్తున్న నిర్మాతలుకూడా చాలా మంది వస్తున్నారు యీ మధ్య. ఈ నిర్మాతల చిత్రాల్లోకూడా కొన్ని జిల్లాల వారీగా అమ్ముడై పోయి వాటిలో కొన్ని మరింత నష్టాన్ని ఏరియాల వ్యాపారస్తులకు సమకూర్చి పెడితే, క్రమంగా ఏరియాల వ్యాపారం నాశనమైపోతే ఆ తర్వాత సంగతేమిటన్నదే యిప్పటి ప్రశ్న. ఇటు పలుకుబడిగల డిస్ట్రిబ్యూటర్లు దెబ్బ తినడం, అటు ఏరియాలంటూ వచ్చిన వాళ్ళు నాశనమై పోవడం భవిష్యత్తులో పరిశ్రమకే ప్రమాదం. వచ్చే ప్రతి చిత్రం హిట్టవుతుందన్న గ్యారంటీ లేదు, పదికీ ఆరింటికి పరాజయాలు సహజం. చిత్రాలు కొనుక్కోవడంలో ఏరియాల వ్యాపారస్థులు ముందూ వెనుకా ఆలోచించుకోకపోతే నష్టపోయేది తాము మాత్రమే కాదు — పరిశ్రమ పూర్తిగా పతనమై పోతుంది. —కాగడాశర్మ

ఎడిటర్స్ మెయిల్

బోనాల మోహన్‌రావు—
మిర్యాలగూడా

ఎర్రకోట నిర్మించడానికి షాజహానుకు 117 ఎకరాలు సరిపోయింది. "చిన్న" కారు ఫ్యాక్టరీనిర్మాణానికి యిందిరాగాంధీ కుమారుడు సంజయ్‌గాంధీకి 400 ఎకరాలు ఎందుకు?

వెనక యు. పి.లో 18 కోట్ల ఖర్చుతో న్యూస్‌ప్రింటుప్లాంటు ప్రారంభించారు. సింగిల్ షీటు కూడా బయటకు రాకుండానే ఫాక్టరీ మూలపడిపోయింది. చిన్నకారన్నది ఒక్కటికూడా బయటకు రాకపోయినా స్థలమైనా తనదిగా మిగలాలిగా!

జీవనతరంగాల్లో చంద్రమోహన్ వ్రాసిన ఒక వచన గేయాన్ని వాణిశ్రీ పాటగా పాడగలిగింది. వచన గేయాన్ని పాటగా పాడ్డం ఎలా సాధ్యపడింది?

లేకపోతే మన కవులు రాసేవన్నీ పాటలూ గేయాలూ అనే అనుకుంటున్నారా మీరు? సంగీత దర్శకులు వాళ్ళ చావు వాళ్ళు చస్తున్నారు ట్యూన్స్ కట్టుకుందుకు!


స్వాతంత్ర్య దినోత్సవంరోజున ప్రధాని గాంధీ మన పాతికేళ్ళ చరిత్రను భూస్థాపితంచేసింది. ఏముందంటారు ఆ చరిత్రలో విశేషం?

ఆ చరిత్రలో ఏముందన్నది చెప్పలేం గానిమన చరిత్రముగింపుకువచ్చిందన్న సంగతి మనకంటె ఆవిడకే ముందుగా తెలిసిపోయినందుకు అభినందించాలి మనం. చరిత్రను భద్రపరచడం అన్నది అది ముగింపుకుచేరే సమయాల్లోనేగదా జరుగుతుంది!!

పి. గాంధీరాజు,
శ్రీకాకుళం.

కృష్ణంరాజు సమర్థుడైన నటుడు. భవిష్యత్తులో మంచిహీరో కాగల్లడు. ఆయన తమపట్ల గొప్ప సద్భావాన్ని వ్యక్తం చేశారు యిటీవల. మీపట్ల అంత మంచి భావాన్ని వ్యక్తంచేసిన వ్యక్తిని మరింత "పాపులర్" చెయ్యడానికి పాటుబడటం మీ ధర్మం. మీ కలాన్ని కొంచెం ఝాడిస్తుంటే అతి త్వరలోనే కృష్ణంరాజు చేరగల అంతస్తులకు చేరిపోగలడు. ఏమంటారు?

మన కలం ఝాడింపులవల్లనే ఎవరూ పైకి వెళ్ళరు. కృష్ణంరాజు 'రాజు' గనుక తొందరలేకుండా నెమ్మది నెమ్మదిగానే యిప్పటి అంతస్తుకు చేరుకున్నాడు. అనవసరంగా మనం తొందరపెడితే పడగొట్టేవాళ్లు కూడా పదిమంది చేరతారు వెనక. కృష్ణంరాజుకు నాపట్లా నాకు కృష్ణంరాజు పట్లా వుండే సదభిప్రాయాలు పదికాలాలు నిలబడేవే. పుబ్బలో పుట్టి మఖలో మాడిపోయే మనస్తత్వం గల కుటుంబం కాదతనిది. జాగ్రత్తగా మహాజాగ్రత్తగా అతడు ముందుకు సాగాలని ఆశీర్వదిద్దాం!



ఎంత యిష్టమున్నా అంతవరకూ వచ్చాక ఆ మాత్రం అడ్డుకోకపోతే శృంగారంలో స్వారస్యమే వుండదు. ఇష్టముంది గదా అని అన్నీ తనే విప్పిపారేసి కానిచ్చుకోమంటేనే పుడుతుంది అసహ్యం! చేతనా వారి 'గీత'లో ప్రసాద్‌బాబు లీలారాణి!

ఎడిటర్స్ మెయిల్

యం. బసవరాజు,
ఎమ్మిగనూరు,

భక్త తుకారాంలో వినడానికి కనీసం పాటలైనా ఉన్నాయి. మరి దేవుడు చేసినమనుషుల్లో?

పొడుగాటివీ వెడల్పాటివీ లావుగా గుండ్రంగా బలంగా వుండేవీ ఎవరి చేస్తుకినచ్చేట్టువాళ్లకి కావలసినన్నికావలసినంత బలమైన తొడలున్నాయి. మీరెక్కడ కాలక్షేపం చేసినా వాటిలో మీకిష్టమైన జతల్ని తలుచుకుంటూ కాలక్షేపం చేసెయ్యొచ్చు హోరుమని కురిసేవానలో దుక్కిదున్నినట్టు!

దేవుడు చేసిన మనుషుల్ని గురించి 'తెలుగువారి మొఘల్ యి అజాం' అన్న మీ పొగడ్త కడుపుబ్బ నవ్వు తెప్పించింది. ఏమంటారు?

మీలాంటి పరేంగిత జ్ఞాన సంపన్నులు ఎంతగట్టిగా దమ్ముపట్టి నవ్వగలిగితే నా చిత్రాలకంత విజయాలు లభిస్తాయని గొంతెత్తి అరుస్తున్నాడు కృష్ణ దేవుడు చేసిన మనుషులూ మాయదారిమల్లిగాడూ విజయాల్ని చూపించి! ఇంక గట్టిగా నవ్వకండి! బాగుండదు!

జగదీష్, తెనాలి.

శర్మాజీ! మీ మంజుల ఎవరో చెప్పేస్తే వచ్చే ముప్పేమిటి? ఎందుకంతరహస్యం?

ఆవిడెవరో ఎలావుంటుందో తెలిస్తే ఒక్కసారిచూస్తే చాలామంది సినిమా వాళ్ళు లక్షలన్నీ అక్కడే కక్కేసుకుని సగం-సగం పూర్తయినచిత్రాలకు డిస్ట్రిబ్యూటర్ల నెత్తిని చేతులు పెడతారని నా భయం. అందులోనూ దగ్గరుండి పిక్చర్లు పూర్తిచేయించుకోవడంలో అయిదారేళ్ళనుంచి నా కళ్ళ నీళ్ళకు కారణమౌతున్న శ్రీ షిలిమ్స్ రామకృష్ణరావుగార్ని చూస్తూ ఆ రహస్యం రివీల్ చేయడం అమానుషమే అవుతుంది!

మాగాపురామన్ దృష్టిలో శ్రీలచ్చన్న షిళ్వాధం ప్రజాద్రోహులట. మీ అభిప్రాయం ఏమిటి?

ప్రజలచేత ద్రోహం చేయబడ్డ వాళ్ల ఆ యిద్దరూ. బహుశారామన్ భావం కూడా ఇదేఅయివుంటుంది. సెంటెన్స్ పారం చేసుకోవడంలో పొరబాటుపడి వుంటారు! ఆయన తరపున నేను సారీ!!

శర్మాజీ! మీరు విజయనిర్మల మీనా విజయవంతమౌతుందనే అనుకుంటున్నారా?

ముమ్మాటికీ! కృష్ణ పాస్‌కుపోయిన చోట పెట్రోలు బంకులేస్తోందిప్పుడు. అయిపోయాడనుకున్న ఆ దుర్తిని అయిదంతస్తులుపైన నిలబెట్టాడిప్పుడు తన మహర్దశలో ,వాటాయిచ్చి. చాలా మంది కొమ్ములు తిరిగిన వాళ్ళకంటె బాగా తీసింది విజయనిర్మల ఆసినిమా. నేటివిటీ విషయంలో అంత చక్కని చిత్రాలు మనకు చాలా అరుదుగా వచ్చాయింతవరకూ. కథా కథనం కొత్తగా ప్రతి పాత్రా సరి కొత్త కొత్తగా కనిపిస్తాయి ప్రేక్షకులకు. చంద్రకళ ముట్టయిన ఘట్టాలు మరీ ముచ్చటగా పరిమళాలు గుబాళిస్తాయి థియేటర్లలో! చూడండి-చూసి మాట్లాడండి!

మీనా తర్వాత విజయనిర్మల కృష్ణల్ని లైలా మజ్నూ తియ్యమనకూడదు! అభిమానులు కనుక యీ సందేశం తమరే యివ్వాలి. ఏమంటారు?

నేనివ్వకుండానే కృష్ణచెప్పేశాడు నాకు సీతారామరాజు తర్వాత అనార్కలి (మొఘల్‌యిఆజాం) తీస్తున్నాన్ని! ఏడిచేవాళ్ళని ఏడిపించడంలో అంతటి మొగాడూ మొనగాడూ మరొకడు వుండడు!


ఈమధ్య వస్తున్న కొన్ని పత్రికలు బొమ్మలకింద కేప్షన్స్ కాగడాలోవలె రాయడానికి తాపత్రయపడుతున్నాయి. మీ కామెంట్?

శృంగారంలో కాగడా శర్మనుమించినవాడు లేడందిట యీ మధ్య మా మంజుల ఒక స్నేహితుడితో. పదో పరకో ముట్టజెప్పి నేనంతకంటేగొప్ప శృంగారం చూపించగలనన్నాట్ట అతగాడు. ఎందుకైనా మంచిది మహా మొనగాడొచ్చాడనుకుని ఆవిడ పాపం పక్క మంచంమీద కాకుండా ఒట్టి నేలమీదే ఏర్పాటు చేసిందట. తీరా చూస్తే ఆ మిత్రుడు రూళ్ళ కర్రను ఒక చివరనున్నగా గుండ్రంగా చెక్కి పట్టుకొచ్చాడట. అది చూడగానే ఆవిడ అరిచిన అరుపులకు పక్కవాళ్ళంతా పరుగెత్తుకొచ్చారట - లీలారాణిని పోలిన హత్యేదో జరిగిపోతోందనుకుని. నలుగురూ కలిసి రూళ్ళకర్ర లాక్కుని తిరగేసి నాలుగేసి పంపించారు. ఇమిటేషన్ల బ్రతుకులెప్పుడూ అలాగే ఎండ్ అవుతాయి!

మీదృష్టిలో మంజులకంటె అతి విలువైన వస్తువేమిటి?

ఆవిడ వేసుకునే లోపల బాడీ. అది దాటి దేవుణ్ణికూడా లోపలకు పోనివ్వదు సాధారణంగా. కనుక దానికున్న విలువ దేనికీ లేదు నా దృష్టిలో. అదావిడకు తెలుసు గనుకనే నా అభినందనకు నన్ను నెత్తినే కాదు ఎక్కడైనా పెట్టేసుకుంటూ వుంటుంది!

వార్తలు వ్యాఖ్యలు



లూజు గౌన్లకు అలవాటుపడితే లోపల బాడీలతో పనుండదు. బరువులెంత భారంగా వూగితే మగవాడంత మత్తులో పడతాడని కొత్తమ్మాయిలకు తెలిసినంతగా పాతవాళ్ళకు తెలియదు. ముళ్ళపూడి ఫ్లాప్ పిక్చరు "అందాల రాముడు"లోని సన్నివేశమిది।

మనుషులెవరో మట్టిబొమ్మలెవరో। చూస్తే తెలుస్తుంది।

బి. భాస్కర్ దర్శకత్వంలో టి. కృష్ణ నిర్మించిన 'మనుషులు మట్టి బొమ్మలు పూర్తయింది. మనుషులు మట్టిబొమ్మలుగా కృష్ణ జగ్గయ్య అల్లు రామలింగయ్య మిక్కిలినేని సాక్షిరంగారావు జమున రమాప్రభ జ్యోతిలక్ష్మి వగైరా నటించారు.

'జీవితం గమ్మత్తయినది. మనం అనుకున్నదీ ఆశించిందీ అందకుండా పోవడం అనుకోని బాధ్యతలూ బాధలూ మీద పడటం అప్పుడప్పుడు జరుగుతూ వుంటుంది' అంటారు యీ నిర్మాతలు. యీ ఆశయంతోనే యీ కథ మలచుకున్నారు. వారి భావాలను తన మూసలో పోశాడు రచయిత మోదుకూరి యాన్సన్. బి. శంకర్ యీ చిత్రానికి సంగీతం నిర్వహించారు. కృష్ణ మహర్దశకు చెందిన వాటా కొంత యీ నిర్మాతలకు కూడా దక్కుతుందంటున్నారు రష్ చూసిన పెద్ద మనుషులు!

పొట్టా బొడ్డూ కొందరికైనా చూపించాలి జ్యోతిలక్ష్మి!

బంగారు మనసుల్ని గురించి జమున కొంచెం ఎక్కువ దబ్బావాయించిన కారణంగా ఆ చిత్రం బాక్సాఫీసు దగ్గర కె. యస్. రెడ్డిని బోర్లా పడుకోబెట్టించినా పాత కథలూ పాతసరుకే మెరుగనిపించి వుంటుంది ఆయని ప్రాణానికి. జ్యోతిలక్ష్మిని వేసుకుని 'జ్యోతి-లక్ష్మి' ప్రారంభించారు. పూర్తి కావస్తోందికూడా. రామకృష్ణ ఇందులో కథానాయకుడు. కథానాయకుడుగా తన చుట్టూకూడా నలుగురు డిస్ట్రిబ్యూటర్లను త్రిప్పుకునే వాతావరణం యితడు కూడా సాధించుకున్న రోజునే యితడి నిర్మాతలూ సుఖపడే రోజు వస్తుంది. ఎక్కడ వేసిన గొంగళీ అక్కడే వుండేలా రామకృష్ణ ఎప్పుడు చూసినా అంతంతగానే వుంటున్నాడు. తినెంతవరకూ బాధ్యుడునన్న సంగతి తను కూడా ఆలోచించుకుని కృషి చేస్తే 'రేపు' అనే దాన్ని సాధించుకోగలడు. కె. ఎస్. రెడ్డి పిక్చరు రామకృష్ణ జీవితంలో ఒక కొత్త మలుపు కావాలని ఆశిద్దాం! మాటలు కృష్ణమోహన్. నిర్మాత ఎస్. కె. వి. రెడ్డి. జ్యోతిలక్ష్మి పొట్టా బొడ్డూ చూపించనంటోందట యీ మధ్య. ఎట్ లీస్ట్ కె. ఎస్. రెడ్డికైనా అవి చూపించి కాస్త ఇతణ్ని నిలబెట్టటం ఆమె ధర్మం. దెబ్బతిన్న వాళ్ళ పట్లనైనా అది ఆమె కనీసధర్మం!

కారు యిచ్చిందిగాని లాక్కోలేదుగా!!

శోభన్‌బాబునూ జయలలితనూ ప్రేయసీ ప్రియులుగా తయారుచేసిన తమ్మారెడ్డి కృష్ణమూర్తిగారి "డాక్టరుబాబు" చిత్రం విడుదలకు సిద్ధంగావుంది, జయలలితతో నాకేసంబంధమూలేదు మొర్రో అని శోభన్‌బాబు పదేపదే చెప్పినా పరిశ్రమ కించిత్తుకూడా నమ్మడంలేదు. జయలలిత శోభన్‌బాబుకి యాభై వేల రూపాయల కొత్తరకం కారొకటి కొని ప్రెజెంటేషన్ కూడా యిచ్చింది అంటున్నారు పరిశ్రమ లోనివాళ్లు. కారులాక్కుంది అని చెప్పుకోకుండా కారిచ్చింది అని జనం చెప్పుకుంటున్నారంటే జయలలిత మంచిపేరే తెచ్చుకుంటోంది అనుకోక తప్పదు. దీనిని కూడా దుష్ప్రచారం క్రిందే ఆ ఇద్దరూ జమకట్టుకుంటే వాళ్లకో నమస్కారం. ఏది ఏమైనా డాక్టరుబాబు వాళ్ళ ప్రేమలతో బాగా శృంగారపాకం పొంగించుకుందనీ ప్రేక్షకుల అండర్ వేర్లకీ చిత్రం కాస్త బిగింపు సాధించి పెడుతుందనీ వార్తలు. శోభన్‌బాబు జయలలితలతోబాటు ఎస్. వి. రంగారావు గుమ్మడి రాజబాబు రాజనాల అల్లురామలింగయ్య ముక్కామల విజయలలిత జి. వరలక్ష్మి చనిపోయిన లీలారాణి వగైరా అతిరథ మహారథులందరూవున్నారు యిందులో. సంభాషణలుజాన్సన్. దర్శకులు లెనిన్‌బాబు!

శతదినోత్సవాలెందుకు శుద్ధ దండగ!!

తాతినేని రామారావు దర్శకత్వంలో ఎన్. ఎన్. భట్టు ఉమాప్రొడక్షన్స బేనర్ మీద నిర్మించిన మరపురాని మనిషి విడుదలకు సిద్ధంగావుంది నాగేశ్వరరావు రంగారావు జగ్గయ్య నాగభూషణం రాజబాబు జయంతి మంజుల లత రోజారమణ యిందులోని ప్రధాన తారాగణం. "శతదినోత్సవాలన్నవి మూడు సెంటర్లలోచేస్తున్నా ఒకటే ముప్ఫైయ్ సెంటర్లలో చేసుకొన్నా ఒకటే అన్నారు యిటీవల నాగేశ్వరరావు తుకారాం శతదినోత్సవంలో!! ఆమాటకొస్తే నాచిత్రాలన్నిటిలోనూ నాకు నచ్చింది బాటసారే" అనికూడా అన్నారు. శతదినోత్సవాలు చేసుకున్నవే గొప్ప చిత్రాలు కావుగనుక భట్టుగారి మరపురాని మనిషికూడాబాటసారి వంటిఉత్తమ కథాఖండమై వుంటుందనీ ఉండాలనీ ఆశిద్దాం. శత దినోత్సవాలెందుకు! దండగ!!

నిర్మాతలకు సత్సంకల్పమేవుంది।

కృష్ణ వాణిశ్రీ గుమ్మడి పి. వెంకటేశ్వరరావు లీలారాణి వగైరాలతో కాశీశ్వరీ ఎంటర్ ప్రెయిజెస్‌వారు వి.ఎస్ బోస్ దర్శకత్వంలో "వింతకథ"ను నిర్మించారు. ఆధునిక ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా చిత్రాలు నిర్మించాలనే సత్ సంకల్పంతో నిర్మాతలు యీ చిత్రాన్ని నిర్మించారట! ఆధునిక ప్రేక్షకులు యీ చిత్రాన్ని విశేషంగా ఆదరిస్తారనీ అలా ఆదరించకపోతే వాళ్ళని పాతకాలపు చాదస్తపు ప్రేక్షకులుగానే మనం భావించక తప్పదనీ హెచ్చరిద్దాం. ఈ చిత్రం తర్వాత తెలుగు దేశంలో ఎంతమంది "ఆధునిక ప్రేక్షకులున్నదీ" ఖచ్చితంగా లెక్కలు తేలిపోతాయి మనకు. ఏదిఏమైనా తెలుగుదేశపు యీ "ఆధునిక ప్రేక్షకుల" మీద కృష్ణకంత సదభిప్రాయం వుందని పించడంలేదు అతణ్ని అనుక్షణం పరిశీలిస్తున్న సన్నిత్రులకు! పైగా యీ చిత్రానికి బంగారు పిచుక ముళ్లపూడి మాటలు—సంగీతం పుహళేంది నిర్వహించారు. చూద్దాం తెలుగు ప్రేక్షకులకున్న "ఆధునికత" ఎంతో నిర్మాతలు ఫలింపజేసుకున్న "సత్ సంకల్ప"మెంతో!!

మైనరుబాబు తర్వాత వస్తున్న మరోబాబు;

చిత్రం అంతంత మాత్రంగావున్నా బిజినెస్ ఎంతెంతోచేసేసుకున్నారు "మైనరుబాబు"లో తాతినేని ప్రకాశరావుగారు, అది విడుదలకాకుండానేకృష్ణ విజయనిర్మలలతో అనిల్‌ఆర్ట్స పేరిట మరో చిత్రం ప్రారంభించేశారుకూడా. శ్రీ ప్రకాశరావు బొంబాయినుంచి బయలుదేరి వచ్చేసిన ముహూర్తం ఎంతోబాగుంది. రంగారావు గుమ్మడి పద్మనాభం రాజనాల సావిత్రి మంజుల శ్రీ విద్య యీ చిత్రంలో కనిపించే తదితరతారలు ఇది "గక్కని యితిపుత్త"మనీ "హృదయాచ్ఛి కరిగించే సంఘటనలు" ఎన్నో వున్నాయనీ అంటున్నారు నిర్మాతలు వారి న్యూస్ బులిటిన్స్‌లో. మైనరుబాబు మనం చూశాం కనుక యీ చిత్రంలోని కొత్త

(తరువాయి 8 వ పేజీలో)

మాటా-మంతీ

వైంత్తంమీద ఉత్తరాది వారు దక్షిణాది వారు కలిసిఆంగ్ల చిత్రాలను చాలామట్టుకు ప్రొహిబిట్ చేసేశారు. నిజమే! మన చిత్రాలు ఆడించుకోడానికే థియేటర్లు చాలడం లేనప్పుడు ప్రతిపట్టణంలోను ఒక థియేటరు కేవలం ఆంగ్ల చిత్రాలకే పరిమితమై పోవడం సబబు కాదు! కానీ మన వాళ్లంతా ఆంగ్ల చిత్రాలను కాపీ కొట్టేయడం ఎంతవరకు సబబో?

• • •

ఈ మధ్య విడుదలైన కొన్ని హిందీ క్రైం చిత్రాలు చూస్తుంటే మన తెలుగు వాళ్ళెందుకు యిలాంటి చిత్రాలు తీయడం లేదు అనిపిస్తోంది! గద్దార్, ఖూన్ ఖూన్ వంటి చిత్రాలు చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను! అవి ఆంగ్ల చిత్రాలను కాపీ కొట్టి తీసినవే అయినా చాలా నాచురాల్టీని తీసుకొచ్చారు: ఆంగ్ల చిత్రాలను మరపించారు, దూండీగారు తీసిన 'కీమత్' చిత్రం కూడా ఓ మోస్తరుగా బాగానే వుంది! తెలుగులో క్రైం చిత్రాల యుగం అయిపోయిందేమోగాని, హిందీలో మాత్రంఆయుగం యింకావుంది. సామాన్యంగా క్రైయిం చిత్రాలు ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటాయి, అందుకే ఆంగ్ల చిత్రాలంటే ఎక్కువమోజు చాలా మందికి. తెలుగులో క్రైం చిత్రాలు దెబ్బ తిండానికి ముఖ్య కారణం సరైన దర్శకులు లేకపోవడమే! అటుపైన జ్యోతిలక్ష్మి విజయలలితలు స్టంటు హీరోయిన్‌లుగా బోరెక్కించడం!

• • •


"గాంధీ పుట్టిన దేశం" చిత్రం చూశాను. మలయాళ చిత్రకథలకు తీసిపోదనిపించింది! ఒకవేళ మలయాళ కథలకూ దీనికీ ఏమైనా సంబంధం ఉందేమో మరి! కథ భావనారాయణదన్నారు! ఆయనకూ ప్రభాకర రెడ్డికే తెలియాలి! ఏమైనా చిత్రం అతి నిరాడంబరంగా కొత్తదనాన్నిచ్చింది. చిత్రం మధ్య మధ్య కోర్టు సీన్స్ ఇంటరెస్టింగ్‌గా వున్నప్పటికీ జడ్జీలు వోవర్‌గా యాక్టు చేశారనిపించింది! చిత్రంలో బాగా నచ్చింది—పెద్ద పేరున్న లాయరూ అతని భార్యా ఏవో కలతలవల్ల ఎడబాటుపాలై ఓ జడ్జీ గారింట్లో కలిసిపోయిన సీను. ఫరవాలేదు. ప్రభాకరరెడ్డికూడా ఒక హీరో ననిపించుకున్నాడు.

• • •

దేవుడు చేసిన మనుషులు మాటలకేంగాని కృష్ణ చేసిన (చేసే) పనులుమాత్రం అటు పరిశ్రమలోనూ ఇటు ప్రేక్షకులలోనూ స్టరింగ్స్ తీసుకొస్తున్నాయి. ఫరవాలేదు! కృష్ణ పరిశ్రమలో తన పలుకుబడిని పెంచుకో గలిగాడు!

కథలేని సినీమా కూడా హిట్టవుతుందనడానికి "దేవుడు చేసిన మనుషులు" చిత్రం సాక్షి. కృష్ణ రాను రాను రామారావుగారి అడుగు జాడల్లోనే నడుస్తున్నాడనిపిస్తోంది. ఒకప్పుడు రామారావుకూడా కాస్ట్లీ పిక్చర్సు తీసేవారు. సెట్టింగుల కెంత ఖర్చయినా వెనుకాడే వారుకాదు! ఉదా॥కు సీతారామ కళ్యాణం, శ్రీకృష్ణపాండవీయం ఆ రోజుల్లో బ్రహ్మాండమయిన సెట్టింగులతో కళాత్మకతను చాటి చెప్పిన చిత్రాలు!

—కె పురుషోత్తమపాత్రో



వయస్సులో వేడి చల్లారిపోయిన తర్వాత ఏ మగవాడికైనా యీ అవస్థ తప్పదు. ఎంత పదునులో వున్న పిల్ల అందుబాటులో కొచ్చి సందిట్లో దూరినా అలా అలా కాస్సేపు అద్దుకుని ఆదుముకుని వేడి పుట్టించుకోక తప్పదు, 'మరపురాని మనిషి'లో రసవద్ఘట్టం!

(7 వ పేజీ తరువాయి)

దనాన్ని గురించి అనుమానిస్తే మనదే తప్పవుతుంది. సంగీతం శ్రీ చలపతిరావు సంభాషణలు శ్రీ భమిడిపాటి నిర్వహించారు—ఇప్పటికింకా దీనికి పేరుపెట్టలేదు!

అందరూ దొంగలే సగం పూర్తయింది

పల్లవీ వారి చిత్రం పేరు "అందరూ దొంగలే" శ్రీ అక్కినేని ఆనందరావు నిర్మాత. ఈస్ట్‌మన్ కలరులో తయారౌతున్న యీ చిత్రానికి వి. బి రాజేంద్రప్రసాద్ దర్శకులు, శోభన్‌బాబు లక్ష్మి రంగారావు నాగభూషణం రాజుబాబు సత్యనారాయణ ప్రభాకరరెడ్డిజయకుమారివగైరా "దొంగ"లెందరో యిందులో వున్నారు! ఇది "విక్టోరియా 203" అని నిర్మాతలు న్యూస్‌బులిటిన్స్‌లో పేర్కొనలేదు గనుక మనంకూడా పేర్కొనకూడదు. మాటలు భమిడిపాటి. సంగీతం మహాదేవన్. ఇప్పటికి సగం పూర్తయిందీచిత్రం.

డిస్ట్రిబ్యూటర్లు లేకుండా పూర్తయినచిత్రం!

యతిరాజు నరసింహస్వామి జయంతి భీమప్పశెట్టి పరిశ్రమకు కొత్తగా వచ్చిన నిర్మాతలు. సప్తగిరి ప్రొడక్షన్స్ బేనరు మీద "జీవితాశయం" అనే సినిమా తీసేశారు. "డిస్ట్రిబ్యూషన్ కాకపోయినా చిత్రం పూర్తిచేసెయ్యడం తాము సాధించిన తొలి విజయమని నిర్మాతలు సగర్వంగా రాసుకున్నారు న్యూస్ బులిటిన్స్‌లో! డిస్ట్రిబ్యూషన్ అక్కర్లేకుండా చిత్రాలు పూర్తిచేసెయ్యగలిగిన నిర్మాతలు పరిశ్రమకు యింకా యింకా రావాలి. అప్పుడే డిస్ట్రిబ్యూటర్ల రోగం కుదుకుతుంది. థియేటర్లు అక్కర్లేకుండా చిత్రాలు విడుదలచేసుకోగల నిర్మాతలుకూడా కొందరు రావాలి. అప్పుడే కలెక్షన్స్ బాగున్నా బాగున్న చిత్రాల్ని పీకిపారేసే థియేటర్ల వాళ్ళ జబ్బుకూడా కుదురుతుంది. డిస్ట్రిబ్యూటర్లు అక్కర్లేకుండా సొంత డబ్బుతో 'జీవితాశయాన్ని' పూర్తిచేసుకోగలిగిన నరసింహస్వామి, భీమప్పసెట్టి గార్లు ధన్యులు. రంగారావు నాగభూషణం కృష్ణంరాజు రావు గోపాలరావు విజయనిర్మల జయంతి వగైరా వగైరా ఏనుగులూ లొట్టిపిట్టలూ పుష్కలంగా వున్న యింత చిత్రాన్ని డిస్ట్రిబ్యూటర్ల అవసరం లేకుండా పూర్తి చెయ్యడమంటే చేతి చమురు ఎంతగా ఒదిలివుంటుందో వూహించవచ్చు. దర్శకులు కమలాకర కామేశ్వరరావుగారు గనుక సక్సెస్‌కు చాలా దగ్గరగానే వున్నారనిపిస్తుంది!!

శతదినోత్సవాలతో నిమిత్తంలేని మరో గొప్ప చిత్రం!

శ్రీ రామానాయుడు పర్యవేక్షణలో దగ్గుబాటి భాస్కరరావు నిర్మించిన అనంతలక్ష్మి వారి 'ప్రేమలు పెళ్ళిళ్ళు' పూర్తి అయింది. ఇది మాదిరెడ్డి సులోచనాదేవి అనే మరో ఆడావిడ లిఖించిన నవల. అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రమిది. 'శత దినోత్సవాలు జరుపుకున్న చిత్రాలే గొప్ప చిత్రాలని నేననుకోను' అని ఆయన యిటీవల పదే పదే నొక్కి వక్కాణిస్తున్నారు గనుక శతదినోత్సవాలు జరుపుకున్నా జరుపుకోకపోయినా యిదో గొప్ప చిత్రమై వుంటుందని ఆశిద్దాం కనీసం ఆయన యిటీవల పదే పదే చెప్పుకుంటున్నట్టు 'బాటసారి' మాత్రంగానైనా సంతృప్తి (ముఖ్యంగా ఆయనకు) కలిగిస్తుందని ఊహిద్దాం! రంగారావు రాజుబాబు శ్రీధర్ జయలలిత శారద స్వర్గీయ లీలారాణి జి. వరలక్ష్మి వగైరా తదితర పాత్రధారులు. మాటలు ఆత్రేయ. దర్శకులు జగమెరిగిన వి. మధుసూదనరావు.

సంసారం సాగరం 12 రీళ్ళు పూర్తయింది

"ఒక పక్క తొలిసారిగా నిర్మించిన చిత్రం 'తాత మనవడు' శతదినోత్సవాలు జరుపుకుని రజతోత్సవంవైపు పరుగులు పెడుతున్న సమయంలో మరో చిత్రం ప్రారంభించడమేగాక పూర్తి చెయ్యడం కూడా ప్రతాప్ ఆర్టు ప్రొడక్షన్స్ నిర్మాత శ్రీ కె. రాఘవ సాధించిన విజయాలలో గణనీయమయింది."

ఇంతవరకూ మూడు పాటలతోపాటు పన్నెండురీళ్ళ చిత్రం తయారైంది. మరో రెండు పాటల చిత్రీకరణతో ప్యాచ్ వర్క్ అవుట్ డోర్ తప్ప మిగిలిన చిత్రం సెప్టెంబరు 20వ తేదీనాటికి పూర్తి అవుతుంది.

శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మించబడుతున్న యీ చిత్రం

(తరువాయి 14 వ పేజీలో)

నిష్ఠురవ్వాలు

ఇంక కళాఖండాలు చూసే ప్రమాదం వుండదు!

ఎస్. భావనారాయణ సినిమా వ్యాపారం నుంచి దృష్టి మళ్లించుకుంటున్నారట. మహాబలిపురానికి యివతల ఏవో నల్లరాళ్ళ ఫాక్టరీ ప్రారంభించారట. కొడుకుల్నికూడా సినిమాలు తియ్యవద్దు అన్నారట. ఎందుకంటే సినిమా ఫీల్డులోకి తన బిడ్డలు రావడం తనకిష్టం లేదట. షావుకారు జానకి నుంచి భావనారాయణగారి దాకా యిదేమాట! సినిమా ఫీల్డు ఎటువంటిదో ప్రజలు దీన్నిబట్టి వూహించుకోవచ్చు. గౌరవకుటుంబాల నుంచి యువతీ యువకుల్ని పరిశ్రమలోకి రమ్మని ప్రకటనలు యిస్తూ గాలింపేది కూడా యీ సినిమా వాళ్లే. ఫీల్డు మంచిదికాదని వాళ్ల స్వంతంగా అంటే అందంగా వుంటుంది. ఏ పత్రికల వాళ్ళయినా అంటే కళ్లి చస్తారు. అదీ యీపరిశ్రమలోని గమ్మత్తు, చెడిపోయేది పైవాళ్ళయితే యిబ్బంది వుండదు. స్వంతం అనేప్పటికే వస్తుంది చిక్కు! ఏమైనా శ్రీ భావనారాయణ నిర్ణయం సముచితంగా వుంది. ఇంక ఆయన 'కళ ఖండాల్ని' అనుభవించి తరించే అవకాశం వుండదు ఆంధ్ర ప్రేక్షకులకు! అయినా రేపు ప్రొద్దున్న ఆయన మళ్లీ ఓ సినిమా తీస్తున్నాను అన్నా మనం రెడీగా వుండాలి. ఆయన కథలమీద ఆయనకెంత నమ్మకమో ఆయన నిర్ణయాలమీద మనకు కూడా అంతే నమ్మకం!

జమున ఆరోపణ సాటి తారల ఖండన

ఆ మధ్య తెలుగు తారలు కొందరు మద్రాసుకు యాభై మైళ్ళ దూరంలో వున్న కైలాస నాథ కోనకు విహారయాత్రకు వెళ్లారు. అదంతా ఆర్గనైజ్ చేసినది శ్రీమతి జమున. కైలాసనాథ కోన పెద్ద పెద్దకొండలతోనూ చిట్టడివి అనిపించుకునే చెట్లూ గుబుర్లూ ఎత్తులూ పల్లాలతోనూ చక్కని జలపాతాలతోనూ నిండి నయనానందకరంగా వుంటుంది. మందుకొట్టి మజా చేసుకుందామన్న వాంఛగల వాళ్ళకది చక్కని ప్రదేశం. విచ్చలవిడిగా స్వేచ్ఛగా జీవితాన్ని అనుభవిద్దామనుకునే యువతీ యువకులు ఎందరో అక్కడకు విలాస యాత్రలకుపోతూ వుండడం కద్దు. తారలు పాతికమంది ఆడా పాతికమంది మగా కలసి అక్కడకు విహారయాత్రకు వెళ్ళారు. సరదాలు తీర్చుకునే వాళ్ళకి అది చక్కని ప్రదేశం. తారలలో పతివ్రతలూ ఏకపత్నీ వ్రతులూ లేరని కాగడా అనదు. ప్రకృతి సిద్ధమైన వాంఛలులేని వాళ్లెందరో తారల్లో వున్నారన్న సంగతికూడా కాగడా ఒప్పుకుంటుంది. ఆ యాత్ర తర్వాత ఎవరు పంపించారోగాని ఆ యాత్రకు చెందిన ఫోటో ఒకటి పంపించారు కాగడాకు. విలాస యాత్రలకు ఆస్థలం ప్రసిద్ధి గనుక ఆ ఫోటో వేసి కాగడాశర్మ గత సంచికలో ఏదో సరదా రాత రాశాడు. ఆ రైటప్‌కు జమున చాలా బాధపడింది. ఆర్టిస్టుల సంఘంలో చాలామంది బాధ పడ్డారని కూడా ఆవిడ కాగడాకు చెప్పింది. కాగడా శర్మ కలం అంటే తనకు అభిమానమేగాని యిలాటి వల్గారిటీ ధ్వనించే రాతలంటేనే తనకు బాధ అంది. నిర్మాతలు చేసుకొనేది వ్యాపారం గనుక తను ఎంత కాదనుకున్నా అప్పుడప్పుడు చిత్రాల్లో మోకాళ్ళపైకి లంగా పోనివ్వక తప్పదు. రేప్ సీనుల్లాటి సీనుల్లో విలన్ చింపేసిన జాకెట్టులోంచి ఎత్తులూ బరువులూ కొంతైనా బయట పడెయ్యక తప్పదు. అది వల్గారిటీ కాదా అని మనం అడిగితే 'అది నిర్మాత వ్యాపారం' అంటుందావిడ. పత్రికలు కూడా కొద్దో గొప్పో అలాటి సరదా రాతలకు పోక తప్పదు. పత్రికలది కూడా వ్యాపారమే అని ఆమె ఒప్పుకోవాలి! పోతే ఆ యాత్రకు సంబంధించిన స్టిల్ క్రింద కేప్షన్‌కు ఆర్టిస్టులందరూ బాధ పడ్డారని ఆమె చెప్పింది అబద్ధం. 'ఒక్క రోజు రెస్టు అంటూ వుంటే హాయిగా మొగుళ్ళతోనో బిడ్డా పాపలతోనో కాలం గడుపుకో వచ్చుగదా? మనకి యీ విలాస యాత్ర లెందుకు?' అన్న వాళ్ళూ ఆ యాత్రకు పోని వాళ్ళూ కూడా వున్నారు తారల్లో! ఈ సత్సందేశానికి జమున సమాధాన మేమిటో! అందరూ బాధ పడ్డారని జమున చెప్పిన తర్వాత కొందరీ మాట అన్నారు శర్మను సమర్థిస్తూ. పలుకుబడీ మెప్పూ తనకే లేవనీ కాగడాభావాల్ని సమర్థించే సహృదయులు కూడా ఎందరో వున్నారనీ జమున గుర్తించడం అవసరం!

కొత్త చిత్రాలు

జయకృష్ణ (జక్కుల రాంబాబు) జె. కె. ప్రొడక్షన్స్ బేనరుమీద ఒక చిత్రాన్ని మొదలు పెట్టాడు. జనవరినుంచి షూటింగు ప్రారంభమౌతుంది, దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు. కృష్ణ విజయనిర్మల ప్రధాన పాత్రధారులు.



అర్ధాంతరంగా మీద పడి అటుపడేసి యిటుపడేసి ఏదేదో చేసేస్తుంటే యిష్టంలేని ఆడది కూడా కొంతసేపు పెనగులాడుతుందే తప్ప చివరికి లొంగిపోక తప్పదు రామారావు ఎందుకంతగా శ్రమపడి ప్రదర్శనం చేస్తున్నాడో! "వాడే వీడు' లో తెలుస్తుంది!

కాగడా ఒక నెల సంచికలు గోవిందా!

కాగడా రెగ్యులారిటీ విషయంలో యిటీవల ఏడెనిమిది మాసాలుగా పాఠకులకూ ఏజంట్లకూ అడుగడుగునా విచారాన్ని తెలుపుకోవలసిన సందర్భాలే ఏర్పడుతున్నాయి. ఇందుకు మా మీద మాకే బాధ కలుగుతోంది కూడా. అయినా, ఎప్పటి కప్పుడు ఏవో అవాంతరాలు కొత్త కొత్తగా వచ్చిపడుతుంటే ఎదురుకోవడంతోనే సరిపోతోంది. గత నెల కాగితం దొరక్క విచారం వెల్లడించవలసివచ్చింది. యీనెల (అక్టోబరు) నుంచైనా నెలకు 2 సంచికలూ వేద్దామనుకున్నా సాగలేదు. కాగితం పుష్కలంగా కొని ప్రెస్‌లో పడేశాం. 10వ తేదీకి మామూలు సంచికా, 25కు దీపావళి సంచికా వినూత్న పోకడలతో అందిద్దామనుకున్నాం. కాని మద్రాసులో యిటీవల లక్షలాది జనాన్ని పీడిస్తున్న కొత్త రకం జ్వరం కాగడా శర్మకూ వచ్చి మీద పడింది. పది లంఖణాలు. మరో పది రోజుల రాసుకోలేని నీరసం! శర్మ కలం చిందులు లేకుండా వెలువడే కాగడా కాగడా కాదన్న పాఠకుల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని రాయగలిగిన రోజునే పత్రికను విడుదల చేద్దామనుకోవడం జరిగింది. అందుకే అక్టోబరుసంచికలకు ఒక నమస్కారం పెట్టి కూర్చుని నవంబరు 1వ తేదీ సంచికగా దీన్ని వెలువర్చడం జరిగింది. అనూహ్యమైన ప్రేమాభిమానాలూ నమ్మకాలూగల ఏజంట్లూ పాఠకులూ మరోసారి శర్మ అశక్తతను మన్నించాలి. ఇంక కాగితం కరువూ, మరో కరువూ ఎలాగూ లేవు గనుక నవంబరు 15వ తేదీ సంచిక సకాలానికి అందిస్తాం. నెలకు 2 సంచికలూ వేసుకోకపోతే మాకు మాత్రం మనుగడ ఎలా! ఏజంట్లు ఎప్పటివలె వెంటనే పైకం పంపి సహకరించాలి.

కోటా కాగితం రేటు రీముకు రెండున్నర రూపాయలు పెరిగిపోయింది. టైటిల్‌కు వేసే కాగితం (మెకానికల్) రీముకు పది రూపాయలు పెరిగిపోయింది. ఈ పెరుగుదల అంతా పది పదిహేను రోజుల్లోనే పెరిగింది. చేసేది లేక యీ సంచికనుంచి 75 పైసలు చేశాం. పత్రిక పది కాలాలు బ్రతకాలంటే పెరుగుతున్న ఖర్చుకు తగ్గ రేటు వుంచక తప్పదు. పాఠకులూ ఏజంట్లూ సహృదయంతో సహకరించ ప్రార్థన! సెలవు.

—కాగడాశర్మ

ఏముందట యీ సి



అంతవరకూ బాగానే వుంది. అంకటితో ఒరిలేస్తేనే ఆశది ఆ మగవాణ్ణి జన్మల్లా చీదరించుకుంటుంది. హరనాథ్ ఆ తర్వాత ఏం చేశాడో ఎంత చేశాడో లేటెస్టు సెక్సు పిక్చరు 'నిజం చెబితే నమ్మరు'లో తెలుస్తుంది!



ఇప్పటి తారల ముఖాలంతగా గుర్తుండడంలేదు ప్రేక్షకులకు. ఎంతసేపూ క్లోజప్స చంకలకూ ఆ ఎత్తులకూ మరీ క్రిందకుపోతే బలమైన తొడలకే పడుతున్నాయి! అవే గుర్తుంటున్నాయి! 'వాడే వీడు'లో మంజుల!

సినిమాలమీద మద్రాసులోని వారి అభిప్రాయాలు!

ఉప్పూ కారం పులుపు కొంచెం ఎక్కువ తక్కువలుగా అందరూ కావాలనుకుంటారు. చప్పిడిగా తినలేరుకూడా. సమ రుచిగా వండితే అందరికీ నచ్చుతుంది. హోటళ్ళలోనూ సంతర్పణలలోనూ సామూహికంగా అందరూ పంక్తి భోజనం చేసి తృప్తి పడేందుకు కారణమదే!

సినీమా పూర్తి అయాక మద్రాసులోని పాత్రికేయులకూ ఫిలిం పరిశ్రమలోని ప్రముఖులకూ చిత్రాల్ని చూపే ఆచారము వుంది. సినీమా చూచాక యిక్కడి మగవాళ్లు ఆడవాళ్లు వెలిబుచ్చే అభిప్రాయాలకూ దేశంలో సామాన్య ప్రజలు వెలిబుచ్చే అభిప్రాయాలకూ సంబంధం వుండదు. మద్రాసు వాతావరణానికి అలవాటుపడ్డ వాళ్ళు పొందే అనుభూతికీ సామాన్య ప్రజల అనుభూతికీ వైవిధ్యముండుటయే అందుకు కారణం. అంతేకాకుండా వ్యక్తిగత అభిమానాలతోను మత్సరాలతోను కార్పణ్యాలతోను చిత్రాన్ని చూస్తారు కనుక ఒక్కొక్కరి దృష్టికి ఒక్కొక్కలా కనిపిస్తుంది చిత్రం. అందువల్లనే మద్రాసులో బాగా లేదంటే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాదరణ పొందడం తధ్యం అనుకుంటారు నిర్మాతలు!

కృష్ణ చెప్పిందే వేదం!

నేను ఏ సినిమా గురించి అయినా సరే కృష్ణ అభిప్రాయమడుగుతాను. సుందర్‌లాల్‌నహతా ఏ చిత్రమైనా చూసి అంచనా వేసి చెబితే దానికి ఢోకాలేదనే ఒక వాదు యుండేది. అది సుందర్‌లాల్ సినిమా పరిశ్రమలో మంచి ఉచ్ఛలో యున్న రోజుల్లో! ఇపుడు కృష్ణ మంచి ఉచ్ఛలో యున్నాడు. పైగా భారీఎత్తున చిత్రాలు నిర్మిస్తున్నాడు. తెల్లారిలేచేసరికి ఆయన విడుదలైన చిత్రాలకు ఏ వూళ్ళో ఎంత వచ్చిందో చెప్పే స్థితిలో యుంటాడు. ఎవరేమనుకుంటున్నారో కూడా ఆయనకు తెలుస్తుంది!

స్కాట్‌లండ్ యార్డులా కృష్ణకు కూడా దేశవ్యాపితంగా చిత్రాలను గురించి ఎవరేమనుకుంటున్నారో తెలిపే బ్రహ్మాండమైన ఆర్గనైజేషన్ యున్నదేమోనని నా అనుమానం!

కృష్ణ చిత్రాల్ని గురించి అభిప్రాయం చెప్పి వూరుకోడు. ఎంత సొమ్ము వసూలు చేస్తుందో కూడా చెబుతాడు! అదీ చిత్రం!

అయితే కృష్ణ ఎప్పుడూ చిత్రంలోని కళాత్మక విలువల గురించికాని ఆర్టిస్టుల నటనను గురించిగాని పాత్రల స్వభావాన్ని గురించి కాని యితివృత్తం గురించిగాని మాట్లాడడు!

దానికి కారణం కూడా లేకపోలేదు. కృష్ణ నటుడిగాకంటె వ్యాపారస్థుడిగా ఎక్కువ ఆలోచన చేస్తుంటాడు!

మంతరావు "చిత్రం ఎందుకు తియ్యాలంటారు?" అన్నాడు, "డబ్బు కోసం" అన్నాను నేను—

హెచ్. ఎం. రెడ్డి "భక్త ప్రహ్లాద' తీసిన రోజుల నుంచీ తీసుకోండి! సినిమాలు తీసేది డబ్బు కోసమే అని నిర్ధారణ అవుతూనే యున్నది.

సమకాలీన సమస్యలు విజయాలకు కారణమా!

'వర విక్రమం' అప్పుడు సమాజాన్ని



అంతిమ ఘట్టానికి అతివేగంలో పడ్డప్పుడూ నరాలు ఎక్కడెక్కణ్ణుంచో తీపితీపిగా కదలాడు పిల్ల ఆ....ఊ....అంటూ నోరు అలా తెరచి....యింకా....యింకా అని కోరుకోవడం సహజం

పత్రికవారికంటె ప్రజలే సంస్కారవంతులా?

"గాంధిపుట్టిన దేశం" చిత్రం ప్రజలనెంతవరకూ ఆకర్షించగలదో నాను అంతు పట్టలేదు. కృష్ణకు ఫోన్‌చేసాను. కొత్తదనం వుంది, అందువల్ల తప్పక ప్రజాదరణ పొందుతుంది అన్నాడు. ప్రభాకర రెడ్డి పత్రికలవారు ఆ చిత్రాన్ని విశేషంగా శ్లాఘించి యుండవలసిందన్నాడు. పత్రికలవారికంటె ప్రజలే ఎక్కువ సంస్కారవంతులని నిరూపించుకున్నారని ఆయన ఆ చిత్రం విడుదలయాక భావించి యుండవచ్చు కూడా!

ఈ మధ్య కృష్ణ సోదరుడు హను

ఉడుకెత్తించిన సమస్య. 'మాంపిల్ల' గాంధీ గారికి విపరీతంగా ప్రజల్లో ప్రాబల్యంగల రోజుల్లో తీసినది. ఆ రోజున సాతంత్ర్య నినాదాలు చేయడం హరిజనోద్ధరణ గురించి ప్రసంగించడం ఫాషన్. అంత రంగంలో ఏమున్నా పైకి మాత్రం ప్రతివాడు దేశ భక్తుడుగాను, సంఘసంస్కర్తగాను కనుపించాలనుకునే వాడు. ఈ రోజున జులపాలు పెంచుకొని, పెద్దపెద్ద తమ్మిలు పెట్టుకొని, చైనా మీసాలు పెట్టుకొని గొట్టాంపాంటు తొడుక్కొని రివల్లా తిరగడం ఫాషన్ అయినట్టే అప్పుడది ఫాషన్. అందుకే మళ్ళీ పెళ్ళి, వందేమాతరం, సుమంగళి, దేవత, అసవాను వంటి చిత్రాల నిర్మాణం జరిగింది.

ముఖ చిత్రాలు : విజయసారధీవారి 'పూలమాల'లో చంద్రకళ : ఆ

...ట యీ సినిమాల్లో ?

...త్మ వసూలు
...దీ చిత్రం!
...ంకోని కళా
...రిస్థుల నట
...స్వభావాన్ని
...గురించిగాని

...లేకపోలేదు.
...పాసస్థుడిగా
...!

మంతరావు "చిత్రం ఎందుకు తియ్యాలంటారు?" అన్నాడు, "డబ్బు కోసం" అన్నాను నేను—

హెచ్. ఎం. రెడ్డి "భక్త ప్రహ్లాద' తీసిన రోజుల నుంచీ తీసుకోండి! సినిమాలు తీసేది డబ్బు కోసమే అని నిర్ధారణ అవుతూనే యున్నది.

సమకాలీన సమస్యలు విజయాలకు కారణమా!

'వర విక్రమం' అప్పుడు సమాజాన్ని

స్వతంత్రం వచ్చాక అన్నీ కాకమ్మ కథలే!

స్వాతంత్ర్యం సిద్ధించాక మనవాళ్లు నిర్మించినవన్నీ కాకమ్మ కథలు. తరువాత మధ్య తరగతి సమస్యలు, ఈతిబాధలు కుటుంబసమస్యలు, అన్నాచెల్లెళ్ళకు, బావా మరదళ్ళకు నిత్య జీవితంలో వచ్చే సంఘర్షణలు చిత్రీకరిస్తూ చిత్రాలు వచ్చాయి. విఠలాచారిగారు మళ్ళీ జానపదాలవైపు తొంగిప్పుడు! యీ మార్పు వచ్చేందుకు కారణం 'పండంటి కాపురం' అఖండ విజయాన్ని పొందడం!

సినిమాలు సమకాలీన సమస్యలతో, సమకాలీన వాతావరణాన్ని ప్రతిఫలించేవిగా వుంటేనే ప్రజలు చూస్తారు!

ప్రజల దైనందిన జీవితంతో పొత్తుగల వాళ్లు మాత్రమే ఆ సమస్యలను చిత్రీకరణ చేయగలుగుతారు.

విజయావారి చిత్రాల విశిష్టత : పటిష్టత!

శ్రీ చక్రపాణి కథలతో విజయా వారు యింతవరకూ నిర్మించిన చిత్రాలలో చావు చూపలేదనీ జాతీయ నాయకుల్ని గురించి పాటలనుగాని దేశనాయకుల ఫొటోలుగాని దేవుని స్తుతించే పాటలుగాని పెట్టనే లేదనీ అన్నారు.

హృదయాన్ని కదిలించే సంఘటనలూ పరవశమందించే దృశ్యాలూ చూపాలి. వాటిలో నవ్యత కనబడాలి. నిన్న చూచినది ఈ రోజున మనకు ఎబ్బెట్టుగా కనబడుతుంది. చెప్పే విధానంలోకూడా కొత్త పుంతలు తొక్కాలి. అది సాధ్యం కానప్పుడు చిత్రాలు ప్రజలను ఆకర్షించలేవు.

హరిజన సమస్యలు యింకా మిగిలాయా!

ఫిలిం ఫైనాన్సు కార్పొరేషన్ వారి ఆసరాతో ఎం. ఎస్. సత్యు 'గరం హవ' అనే ఒక చిత్రం తీసాడు. ఆ చిత్రం పాకిస్థాన్ విభజన తరువాత భారత దేశంలో మహమ్మదీయుల సమస్య తీసుకు తీసినది.

అన్నివిధాలా భంగపడిన ఒక ముస్లిమ్ చివరకు జీవన వసతులు కావాలని ఆందోళనచేస్తూ వస్తూన్న ఊరేగింపును చూచి ఉత్తేజితుడై అందులో చేరి పోతాడు! దీని తరువాత హరిజన సమస్య తీసుకుని చిత్రం తీయగలనని శ్రీ సత్యు అన్నారట!

చిత్రాలవల్ల ప్రజలు వినోదాన్ని కాంక్షిస్తారు. చిత్రాలు ప్రబోధాత్మకంగా యుండాలనే నియమమంలేదు కాని ప్రతి కథలోనూ ఏదోఒక నీతి యుండకపోదు.

నీతి చెప్పేందుకు క్లాసురూములో బడిపంతులు అనుసరించే విధానం అవలంభిస్తే చిత్రం బోరుకొట్టేస్తుంది. ఆ నీతి ప్రజలకు చేరదుకూడా!

(తరువాయి 12 వ పేజీలో)



...ో పడ్డప్పుడూ నరాలు ఎక్కడెక్కడ్ణుంనో తీపితీపిగా కదలాడుతున్నప్పుడూ మనుస్సులో వున్న ...రు అలా తెరచి....యింకా....యింకా అని కోరు కోవడం సహజం! 'వింత కథ'లో కృష్ణ, వాణిశ్రీ!

...శ్రీ

...త్రం ప్రజల
...నాన అంతు
...ను. కొత్త
...ప్పక ప్రజా
...ప్రభాకర
... విశేషంగా
...ను. పత్రికల
... సంస్కార
...ని ఆయన
...భావించి
...డు హను

ఉదుకెత్తించిన సమస్య. 'మాలపిల్ల' గాంధీ గారికి విపరీతంగా ప్రజల్లో ప్రాబల్యంగల రోజుల్లో తీసినది. ఆ రోజున స్వాతంత్ర్య నినాదాలు చేయడం హరిజనోద్ధరణ గురించి ప్రసంగించడం ఫాషన్. అంత రంగంలో ఏమున్నా పైకి మాత్రం ప్రతివాడు దేశ భక్తుడుగాను, సంస్కర్తగాను కనబడాలనుకునే వాడు. ఈ రోజున జులపాలు పెంచుకొని, పెద్దపెద్ద తమ్మెలు పెట్టుకుని, చైనా మీసాలు పెట్టుకుని గొట్టాంపాంటు తొడుక్కొని రివల్లా తిరగడం ఫాషన్ అయినట్టే అప్పుడది ఫాషన్. అందుకే మళ్ళీ పెళ్లి, వందేమాతరం, సుమంగళి, దేవత, అనవాడు వంటి చిత్రాల నిర్మాణం జరిగింది.

మళ్లించారు సినీమాలను. ఊదరకొట్టాక జనం విసిగిపోయారు.


పాత కాష్ట్యూములు ఆయుధాలు వాహనాలు మార్పించి సమకాలీన వాతావరణంతో హింసా ప్రధానమైన చిత్రాల వైపు మళ్లించారు ప్రేక్షకుల్ని. హింస ఒక్కటే పండకపోయేసరికి దానికి సెక్సును జోడించారు. స్త్రీని అర్ధనగ్నంగా చూపడం మర్మాయవాలను కవలించడం వంటివి చేసి ప్రేక్షకులను మురిపించబోయారు.

అదీ వికటిస్తూందనుకుని మళ్ళీ ధోరణి మార్చారు. మళ్ళీ కుటుంబ సమస్యలతో చిత్రాలు తీయడం ఉధృతంగా జరుగు

విజయసారధీవారి 'పూలమాల'లో చంద్రకళ : ఆఖరు కవరు జ్యోతిలక్ష్మి



ఆమెకున్నవి పెద్దవా అతడికున్నవి పెద్దవా అన్నది చెప్పలేం. హరనాథ్‌కున్న ఒళ్లు కొందరాడవాళ్లకు లేక యిబ్బంది పడుతున్నారీ మధ్య మద్రాసులో! దేవిక వక్షోజాల్ని పొట్ట తినేసింది! 'నిజం చెబితే నమ్మరు'లో!



లూజు బ్లౌజులు యిప్పటి ఫాషను. ఉరువూ బరువూ మగవాళ్ళ ముఖంమీద పారేసి ఆనందించడం యిప్పటి ఆడపిల్లల కొత్త గేము! అవీ ఆ చూపులూ చూశాక మీదపడిపోకూడదు మగాడు. పడితే తప్పు అంటుంది ప్రమీల!

కాగడా సమీక్ష

మాయదారి మల్లిగాడు!

ఆదుర్తి తీసిన మాయదారి మల్లిగాడు మహా మాయగా వుంది. అఖండ విజయాన్ని సాధిస్తోందని ఒకవైపు మంచి వార్తలు. అంత అఖండ విజయానికి కారణమేమిటన్నది ఎంతగా తలకాయలు బ్రద్దలు కొట్టుకున్నా అర్థం కావడంలేదు· కథా కథనంలోగాని పాత్రల సృష్టిలోగాని పాత్రలు ప్రారంభమైనప్పుడు కనిపించిన లక్షణాలు గమ్యానికి చేరుకోవడంలోగాని ఎక్కడా కంటిన్యూయిటీ ఆఫ్ థాట్ లేదు· ఒట్టి కన్‌ఫ్యూజనే మిగులుతుంది. మల్లిగాడు తన కేర్పడ్డ అస్తవ్యస్త పరిస్థితుల మేరకు దుర్మదాంధ సమాజంమీద కత్తికట్టి పెద్ద రౌడీగా మారిపోతాడు. బుంగమీసాలూ లుంగీ బెల్టూ కత్తీ గిత్తీ అన్నిటా ఆర్భాటంగా కనిపిస్తాడు. దుర్మదాంధ సమాజాన్ని దిక్కు తోచకుండా చేసిపారేసి తిక్క కుదురుస్తాడు అని అనుక్షణం ఎదురు చూస్తూనే వుంటాం. ఆ కత్తికీ రౌడీజాన్ని సూచించే లుంగీకీ అంతు లేనంత విలువ యిచ్చి కూర్చుంటాం.

మీసాలు వేస్తుగా పెంచుకున్నాడనీ కత్తికేవలం మేకపోతుగాంభీర్యమనీ అడుగడుగునా అనుకుంటూనేవుంటాం. ఆద్యంతం కథకోసంగాని కథలో థ్రిల్ కోసంగాని కృష్ణపాత్రచేసింది ఆవగింజంత కూడా కనిపించదు. చిట్టచివరకి శుద్ధ అసమర్థుడుగా రెండుసార్లు జైలుకుపోవడం, ఒక కుర్రవాడి నిజాయితీ కారణంగా బైటపడడం చూసి "అయ్యో! యింతేనా యింతరౌడీ సాధించింది" అనుకుంటాం. ఇది కృష్ణ ధరించిన పాత్ర. పోతే యీ కథలో మంజుల తాను అంతకంటె రౌడీనంటుంది. అతడు భయంకరంగా కిర్రు చెప్పులు కదిలిస్తే ఆమె అంతకంటె ఛాలంజీగా కాలి గజ్జెలు బిందె బోర్లించికొట్టి కలవరపరుస్తుంది. ఒకానొక ఘట్టంలో అతగాణ్ణి లాగి లెంపకాయ కొడితే గింగిరాలు తిరిగి కాలవలోపడతాడు. కృష్ణపాత్ర వీక్ అయినప్పుడు యీ పాత్ర విజృంభిస్తుందని ఆశిస్తాం ఆ తర్వాత. కాని (మంజుల) అంతకంటె బేవార్సుగా తయారైంది. కృష్ణ యిరుకుల్లో పడగానే యీ పాత్ర ఏడవడం మొత్తుకోవడం తప్ప సాధించింది లేదు ఇలా కథను బలంగా ప్రారంభించిన యిద్దరు పెద్ద రౌడీలు కథలో ఎందుకు కాకుండా ఏ థ్రిల్లు లేకుండా చస్తాయి. చస్తాయంటే చచ్చాయని కాదు అర్థం. సాధించింది ఏమీ లేదని చెప్పడం మాత్రమే: ఈ రెండు పాత్రలూ కథకు ఏ విధంగానూ ఉపకరించకపోగా సహజంగా అనేక సినిమాల్లో యిలాటి పాత్రలే ధరిస్తున్న నాగభూషణం, సాక్షి రంగారావు అల్లు రామలింగయ్య రాజుబాబు అంజలీదేవి వగైరా కథంటూ ఏదో ఒక రకంగా నడవడానికి తోడ్పడతారు. జయంతి పాత్రలో ఒక వెరైటీ వుంది. ఆమె తప్పుడు జీవితానికి అలవాటు పడ్డదైనా కోర్టులోనూ స్వాములవారి ఎదుటా ఆమె మాట్లాడిన మాటలకు చప్పట్లు కొట్టాలనిపిస్తుంది. అందుకు డైలాగ్ రైటరు అభినందనీయుడు. జయంతి కూడా తన ప్రత్యేకతను నిలుపుకుంది. దొంగ స్వాములవారుగా పరస్త్రీ లోలుడుగా పద్మనాభం పకడ్బందీగా నటించాడు. ఫోర్ ట్వంటీ గవర్నమెంటు ఉద్యోగిగా రాజుబాబుకూడా మార్కులు సాధించుకున్నాడు. వయస్సులో వున్న వితంతువుగా కోరిక లున్న జాణగా ప్రసన్నరాణి యువ ప్రేక్షకుల్లో కొంత వేడిని పుట్టిస్తుంది. అందగత్తె కాకపోయినా వుండవలసినవి వుండవలసినచోట్ల వుండవలసిన విధంగా వున్నాయి గనుకా సన్నటితెల్లచీరలోంచి అవి పైపైకి పొంగేవి గనుకా స్వాములవారికేగాదు ప్రేక్షకులకుకూడా దొరికితే గిరికితే ఒకచూపు చూడాలనే అనిపిస్తుంది: దారుణమైన వాంఛగలవాళ్ళు పుష్కలంగా తీర్చుకోగల హంగులన్నీ ఆమె బాడీలో వున్నాయని అనిపించారు ఆదుర్తి గారు. ఎంతవరకూ నిజమో ఎంతవరకూ అబద్ధమో నిజానికి మనకు తెలియదు!

ఇంతగా యీ విమర్శ రాశాం గనుక



కొంతమందికి చనిపోయిన తర్వాతనే పాపులారిటీ వస్తుంది. లీలారాణి ముఖంలో ఎంత గ్లామరుందో ఆ చీరలో ఎన్నెన్ని అందాలున్నాయో మర్డరయిపోయిన తర్వాతనే బైట పడుతున్నాయి. యీ స్టిల్ చేతనా వారి 'గీత'లోనిది! ఏదైనా చేసెయ్యొచ్చుగాని చంపెయ్యడం మహాదుర్మార్గం అనిపిస్తుందీ ముఖం చూస్తే!

యీ చిత్ర విజయానికి కృష్ణ మంజులా కారణం కారని మనం అనకూడదు. నిజానికీచిత్రం యింత అఖండ విజయం సాధించడానికి కృష్ణే ఎక్కువగా కారణం. అతడిపాత్ర గెటప్‌లో వెరైటీవుంది. అర్ధనగ్నంగా అప్పుడప్పుడు కనిపించిన తీరులో అనేకానేకమంది యువతుల్ని ఆకర్షించే విగ్రహముంది. నిన్న మొన్నటి దాకా మామూలుగానే ఎంతమందినైనా కొట్టగలడనిపించుకున్న కృష్ణ 'పచ్చి రౌడీ'గా కనిపించడం ఒక ప్రత్యేకత. అందునా కృష్ణ కలర్ చిత్రాలలో మహర్దశను నిరూపించుకున్నాడు. అతడి మహర్జాతకం మల్లిగాడు విజయానికి భిక్ష పెట్టింది. యిదే కథను మరో నిర్మాత కృష్ణతో కాకుండా బ్లాక్ అండ్ వైట్‌లో తీసి వుంటే తప్పకుండా ఫ్లాప్ అయి వుండేది. దేవుడు చేసిన మనుషులు ఎందుకు హిట్టయిందో మల్లిగాడు కూడా అందుకే హిట్టయింది! ఆదుర్తీ కలరూ రామకృష్ణ ఫోటోగ్రఫీ మంజుల కన్నె వయసూ తదితర ఎస్పెక్ట్స్!

(11 వ పేజీ తరువాయి)

సినిమా వారికి ప్రపంచాన్ని గురించేమి తెలుసు?

ఇక్కడ సినిమాలలో నటించేవాళ్ళకు ఏమిచెయ్యాలో తెలియదు. తీసేవాళ్ళకూ తెలియదు. అందరూచేసేది ప్రయోగమే!

కృష్ణ "నన్ను మీరు యింక సినిమాలను గురించి అభిప్రాయాలు చెప్పవద్దు." అనడంలో సబబులేకపోలేదు. నేను ప్రేక్షకుల దృష్టితో సినిమాలు చూడను. విమర్శకుడి దృష్టితో చూస్తాను. ఏదో ఒకపోకడ ప్రజలకు నచ్చితే బోరంతా భరించేశక్తి ప్రజలకున్నది! నాకులేదు!

ప్రజా హృదయాన్ని తెలుసుకొన్నవాడే ప్రజాహితుడు అవుతాడు.

ఎన్నికల్లో నెగ్గిన ఎం. ఎల్. ఏ. లంతా ప్రజాసేవకులు కారు. వారిని ప్రజలు ఎన్నుకొన్నారు కనుక వాళ్ల మంచి వాళ్ళేనని అనమంటే కృష్ణకూడా ఒప్పుకోకపోవచ్చు.

మనం యీలాంటీ సెంటిమెంటు నంగీకరించం. హీరో ఉదాత్తంగా యుండాలనుకుంటాము. లేకపోతే ఎంమకీ వేలం వెర్రి? కృష్ణంరాజు విలన్ వేషం వెయ్యనన్నాడు. శ్రీధర్ సరేసరి! గిరిబాబుకూడా వేయనంటాడు. నాగభూషణం వద్దంటున్నాడు. రంగారావుకూడా అంగీకరించడు. దుష్ట స్వభావంగల పాత్రలు ధరించేందుకు ఎవ్వరూ అంగీకరించరు ఎందువల్ల? ప్రేక్షకులకు తమయందు ఎక్కువ గౌరవభావం కలిగేట్టు చేసుకోవడం కోసం!

విమర్శకులే కాదు, నిర్మాతలు కూడా తమకుగల పరిమితమైన పరిజ్ఞానంతో ప్రజల ఈప్సితాలపై ప్రయోగాలు చేస్తున్నవారే! అందరూ చేసేది ప్రజలకు విభ్రాంతి కలిగించి బెలిపించి డబ్బు రాబట్టుకోవాలనే! అందువల్లనే నిన్న సుందర్‌లాల్ అంచనాలు గొప్పవి అయాయి. నేడు కృష్ణవి గొప్పవి అవుతున్నాయి!

—మాగాపురామన్

పాపం - హీరో క్రీస్తు కోరల్లో చిక్కాడు!!

శ్రీ శోభన్‌బాబును ఏసు క్రీస్తుగాను

శ్రీమతి శారదను వరిజన్ మేరీగానూ వేసి బైబుల్ కథల్ని ఏకంచేసి 'క్రీస్తు చరిత్ర' గా నిర్మించుదామనుకున్నారట శ్రీమా[?]రెడ్డి (వీరు ఉషశ్రీ చిన్నప్పరెడ్డి సోదరులూ ప్రతి సక్సెస్‌ఫుల్ చిత్రం స్క్రిప్టుకీ అధినేతలూ అని తెలిసింది. నిజమో కాదో!) కాని ఏ కారణం చేతనో మానుకొన్నారు. హాలీవుడ్ స్థాయిలో తీయవలసిన బైబుల్‌ను ఒక సర్వ సాధారణ తెలుగు చిత్రంగా తీయడమా? అని సందేహించడంవల్లనే కావచ్చును. తదనంతరం క్రీస్తు నామం సర్వసాధారణమై శ్రీనివాస్ యింటర్వ్యూ చెయ్యగా క్రైస్తవ మతం గురించి నాకు ఎక్కువగా తెలీదు. ఆ మత సంప్రదాయాల గురించి ఎక్కువగా తెలీనిదే క్రీస్తు పాత్రనెట్లా పోషించను?' అన్న ధోరణిలో మాట్లాడారట శ్రీ యన్. టి. రామారావు! ఎవరో Man in the street ఈ మాటలంటే వూరుకునే వాళ్ళమేగాని రాజూ-పేదాలో పోలిగానిగా నర్తనశాలలో బృహన్నలగా Glamour-less పాత్రల్ని అసమానంగా పోషించిన ఎన్. టి. రామారావు యీ మాటలన్నారు! శ్రీ శోభన్‌బాబు క్రీస్తు పాత్రధరించేందుకు సందేహపడుతున్నారు. వరిజన్ మేరీగా పీటర్ గా ఎవరో


సైడ్ లైట్స్

పోయింది మన నిర్మాతల నోళ్ళల్లో! తమ తదుపరి చిత్రం 'ఏసు క్రీస్తే' అనడం ప్రారంభించాడు ప్రతి తెలుగు చిత్ర నిర్మాతా. సీతారామరాజు తరువాత తిరిగి అంతటి 'పాపులారిటీ'ని తెచ్చుకున్నాడీ ఏసుక్రీస్తు! తిరిగి రెండున్నర ఏళ్ళకు అనపర్తి వాస్తవ్యులు శ్రీ కె. వి. రెడ్డి (స్వర్గీయ దర్శకులు కాదు!) అనే ఆయన విజయచంద్రను హీరోగావేసి క్రీస్తు చరిత్రను ఒక చిత్రంగా తీస్తామన్నారు. వరిజన్ మేరీగా విజయలలిత నటిస్తుందనుకున్నాను కాని కాదట! ఎవరెవరో Local Artists ఈ చిత్రంలో వుంటారట!!

ఆ మధ్య ఆంధ్ర పత్రిక సోదరుడు Local Artistsను వేసుకుని క్రీస్తు పాత్రకు సిద్ధపడటంలో విజయచంద్ర ధైర్యమేమిటో! ఈ చిత్రానికి రచయిత ఎవరో 'నారాయణ'అని నిర్మాత చెప్పారు. (ఈయన తన స్క్రీన్ ప్లేను Biblical Language లో రాసారో మరే భాషలో రాసారో!) క్రీస్తు ఫిలిం సంగతి వదిలేద్దాం. ముందు క్రీస్తుగా వేసే పాత్రధారికి కొన్ని Limitations వున్నాయి.

అవి వాచకం ప్రవర్తన వగైరా. క్రీస్తుగా విజయచంద్ర స్టిల్సును మద్రాసు చర్చి అధిపతులు మెచ్చి ఆశీర్వదించారట.

పాలెపు నరసింహం



శ్రీ కొవ్వలి తను రాసిన వెయ్యవ పుస్తకం 'మంత్రాలయం'ను శ్రీమతి సూర్యకాంతానికి అంకితం యిచ్చారు యిటీవల. సూర్యకాంతం ఆయనకు వెయ్యిన్నూట పదహార్లు డ్రాఫ్టు కానుకగా సమర్పించింది. రాజుబాబు నూటపదహార్లిచ్చాడు!

క్రీస్తుపాత్రను ఎంతటి మహారచయితయినా Biblical Language లో రూపొందించవలసివుంటుంది ఇలా రూపొందించడమే హీరోపాలిట శాపమై కూచుంటుందికూడా! 'ప్రభువా రమ్మన్నాడు' అని రాశాడొక రచయిత. 'ఈ చిత్రాన్ని తిరిగి పొమ్మన్నాడు.' అంటారు మన తెలుగు ప్రేక్షకులు! అందుకే యీమధ్య విజయచంద్రను కలిసినప్పుడు మాటల సందర్భంలో 'రాముడు కృష్ణుడు వంటి పురాణ పాత్రలకు ఒక సంప్రదాయబద్ధమైన వాచకముంది. షణ్ముఖి ఆంజనేయరాజుగారు (శర్మగారూ! క్షమించాలి) వేసినా మన ప్రేక్షకులు applause చేస్తారు. క్రీస్తు వాచకం చాలా కష్టతరమైనది. ఏమంటారు?' అనడిగాను. నేనీ ప్రశ్న అడిగే సమయానికి ప్రొడ్యూసర్‌కూడా దగ్గరే వుండటంచేత గావును విజయచంద్ర కొంచెం తడబడుతూనే 'ఏముందండీ; నేను కాకినాడ మెక్లారిన్ స్కూల్లో (మర్యాద గౌరవంకల ఒకే ఒక స్కూలు!) బైబుల్ పాఠాలు నేర్చుకొన్నాను! కనుక Some how OR other I can adjust' అన్నాడు. అదీ విజయచంద్ర ధైర్యం. మొగాడు! ఇక క్రీస్తు మన దేశానికి చెందిన వాడు కాదు. ఆ మతం పూర్తిగా విజాతీయం. అయినా క్రీస్తు ఎట్లా మసలినదీ విజయచంద్ర కొక్కడికే తెలుసుంటుంది!

పైగా వరిజన్ మేరీగా local ఊర్వశులూ మేనకలూ పాత్రధారణ చేస్తారట. వీరందరికీ క్రీస్తే పాఠాలు చెప్పాలి! Team work విలువ విజయచంద్రకు మాత్రం తెలీదా? కాకుంటే ఏసుక్రీస్తు పాత్రను అనితర సాధ్యంగా, ఒక కొత్త మెరుపుతో నిర్వహించగలననే ఆత్మ విశ్వాసం విజయచంద్రకుండవచ్చు. అది మనకు ఆశ్చర్యంగానూ వుండచ్చు! వుంటుంది! తప్పదు!!


శ్రేయోభిలాషిగా ఒక సూచన. నాలుగైదు చిత్రాలు తను హీరోగా వేసినవి విడుదలైన తరువాత, అప్పటికి పూర్తయితే ఈ క్రీస్తు చరిత్రను విడుదల చేసుకోవచ్చును. ఏమైనా ఈ బాధ్యత లన్నింటినీ విజయచంద్ర కొదిలేద్దాం. మన అప్-కమింగ్ హీరో విజయచంద్ర క్రీస్తు కోరల్లో చిక్కాడు కనుక GOD SAVB OUR HERO VIJA YA CHANDRA! ఆ సర్వ రక్షకుడైన ఏసుప్రభువే మన హీరో విజయచంద్రను రక్షించుగాక!

* * *

భక్తతుకారాంలో భక్తుడు కనిపించలేదు సరికదా కళ్యాణవర్మా దసరాబుల్లోడూ కనిపించారని శర్మ రాసినదే నిజం! నయమే రంగేళీరాజా కనిపించలేదు! తుకారాంలో శివాజీ అస్తమానూ అప్రస్తుతంగా మీసంమీద చెయ్యవేసి విసిగించడమే కాకుండా ఎందుకో తెలియకుండా ఆలయ ప్రాంతమంతా అదేపనిగా చుట్టేస్తూవుంటాడు! (మహానటుడు శివాజీ భక్తింసాన్ని అభినయించేవిధానం కావచ్చునది!) తుకారాంకన్నా మహా విష్ణువు చిన్నవాడు. తుకారాంగా వేసినది తెలుగు సినిమాల అగ్ర నటుడు నాగేశ్వరరావు కనుక మహావిష్ణువంతటివాడు అణుక్షణం ఒణికిపోతూ వుంటాడు. ముచ్చెమటలూ పట్టేస్తూవుంటాయి! రంగు చెదరిపోవనంతవరకూ నయమే! ఈ అప్రస్తుతాల సంగతి అటుంచితే హంపీ శిధిలాలను ఒక చారిత్రక చిత్రానికి యింత సుందరంగా రసోచితంగా వుపయోగించుకున్న మరో తెలుగు దర్శకుడు లేడు మనకు! అందుకుగాను శ్రీ వి. మధుసూదనరావుకు నా అభినందనలు తెలుగుదేశంలో తుకారాం శతదినోత్సవం జరిపించుకున్నది. (నిజం! నమ్మాలిమీరు!)

* * *

జ్యోతిలక్ష్మి సెక్సుపాఠాలు



"సెక్సు గురించి మాకంతగా తెలియదు. పునర్జన్మంవంటి మళయాళీ చిత్రాల్లోని సెక్సు మాకంతగా నచ్చలేదు" అందట కుమారి జ్యోతిలక్ష్మి! చింతామణిలో అపర చిత్రంగా పేరు మోసిన శ్యామల వెనకోసారి జ్ఞానవాశిష్టంలోని శ్లోకం చదువుతూ శంకరాచార్యుని గురించీ అతని అద్వైత వేదాంతం గురించీ ఒకటే ఎక్స్‌ప్లెయిన్‌చేసి తలనొప్పి పుట్టించింది. జ్యోతిలక్ష్మి స్టేటుమెంటును ఒక విజ్ఞానదాయక తడి-మడి బట్టల రంగుల పత్రికలో చదవడం తటస్థించిన నాకు శ్యామల వుదంతం జ్ఞాపకం వచ్చింది. ఏ సావిత్రో భానుమతో వరలక్ష్మో సెక్సు గురించి విముఖత చూపుతూ మాట్లాడితే ఒక అందం కాని కొక్కోకుణ్నే పుద్రిక్తపరిచే క్లబ్బు డాన్సర్సు జ్యోతిలక్ష్మి హాలం జయకుమారి సెక్సు గురించి పరమ పతివ్రతలవలె మాట్లాడటమేమిటి? పునర్జన్మంవంటి" "కథానుగుణ్యంగా సెక్సున్న" చిత్రంలో నటించడానికి ఆమె కభ్యంతరమా? క్లబ్బుడాన్సుల పేరుతో తొడలు ఝాడిస్తూ ఎగరడం పరమ పాతివ్రత్యమా? మల్లారెడ్డిగారి గేయాన్ని వివర్చుచేసి చెప్పుకుంటే "తెలుగు నాట సెక్సు రసం తెప్పలుగా పారుతోంది. డ్రయినేజీ స్కీము లేక డేంజరుగా మారుతోంది!".

* * *

"నేను వందకు పైగా తెలుగు చిత్రాలలో నటించాను. అయినా నాకు ఊర్వశి బిరుదు రాలేదు." అన్నారట శ్రీమతి జమున శ్రీమతి శారద అభినందన సభలో 1937నుంచి సుమారు 450 చిత్రాలలో నటించిన Extra నటి సంపూర్ణమ్మగారికి ఏ బిరుదూలేదు. బిరుదులకు చిత్రాల సంఖ్య ప్రాముఖ్యం కానేరదు. అభినందన సభల్లో అప్రస్తుతాలు మాట్లాడి సన్మానితుల్ని నొప్పించడం ఒక్క తెలుగువారికే చెల్లింది. వెనక భమిడిపాటి కామేశ్వరరావుగారు ఒక అందమయిన ప్రహసనం రాసారు. అందులో ఒకతను ఏడుస్తూ కనిపిస్తాడు. ఎందుకేడుస్తున్నావని ప్రశ్నిస్తే, పక్కవాడు బాగుపడిపోతున్నాడని జవాబు చెబుతాడు. తెలుగువాళ్ళ మంచి స్వభావానికి గుడ్ కేరికేచరు అది! ఎవరి ఇన్‌ఫ్లూయెన్స్‌తోనూ నిమిత్తం లేకుండా "స్వయంవరం"లో అనుపమానంగా నటించి రెండోసారి ఊర్వశి తెచ్చుకున్న శారదను ఆశీర్వదించడానికి బదులు "నేనూ నా చిత్రాలూ" అంటూ అప్రస్తుతాలు మాట్లాడిన శ్రీమతి జమునకు "వజ్రాన్ని తూచడానికి వీసె రాయి అనవసరం అన్న సామెత తెలీదనుకుందాం! ఏమైనా వందకు పైగా తెలుగు చిత్రాల్లో నటించడమంటే మాటలా మరి! అందుకైనా ఆమెకో బిరుదూ మేమెంటో యిచ్చి ఆమెను సంతోషపరచడం మన సోషలిస్టు ప్రభుత్వపు తక్షణ కర్తవ్యం!

* * *

పిఠాపురం ప్రాంతంనుంచి మిస్ వందన బి. ఏ గారు (వీరు MUSINGSలోనూ కాగడా శక్తివంతమైన ఎడిటోరియల్స్‌లోనూ కొన్ని భాగాలు చదివి మెచ్చారట) యెకాయెకిని వెదుక్కుంటూ ద్రాక్షారామకు వచ్చేశారు. శర్మవలె ఆ ఊరికంతా అప్రాచ్యునిగా పేరుమోసినవాణ్ని కావడం చేత సులువుగానే నా యిల్లు చేరుకున్నారు. వచ్చీరావడంతోనే "మీకు శోభన్ అభిమానం తగదు. కృష్ణ మహా మహా మహా నటుడు...." అంటూ రాణీ రుద్రమదేవిలా విరుచుకు పడ్డారు. నేనెక్కడో శోభన్‌ను ప్రశంసిస్తూ రాశాను గావును! కృష్ణగారూ! తెరమీదా తెర వెనుకా ఎంతమంది యువకుల యువతుల మనసుల్లో మంటలు రేపుతున్నారో మీరు! తర్వాత మిస్ వందనకు యిలా జవాబిచ్చాను.

"చూడండి మిస్ వందన! నేనూ శర్మా మీరు భావిస్తున్నట్టుగా Out of the ordinary ఏమీకాదు. కలం చేతపట్టామా మాకు ఏ ఒక్కరిపైనా ప్రత్యేకాభిమానాలు వుండవు. నేరము శిక్షలో కృష్ణా, శారదలో శోభన్ అసమానంగా నటించారు. తాసిల్దారుగారమ్మాయినుంచీ శోభన్‌బాబు కథలన్నీ ఒక మూసలోనే పోత పొయ్యబడుతున్నాయి. 'ఇదా లోకం'తో శోభన్‌బాబూ దర్శకుడు ప్రకాశరావూ కూడా 'యింతేనా మీ పస' అనిపించుకున్నారు. శోభన్‌బాబు కథల ఎన్నికలో నాణ్యం లోపిస్తున్నది! మీరేదో కృష్ణాభిమానులుకదాఅని శారదలో శోభన్ బాగా నటించలేదు" అని రాయము. అని శాంతపరిచాను, అనంతరం దేశానికంతా ప్రసిద్ధికెక్కిన భీమేశ్వరాలయానికి ఆమెకు "ఎస్కార్టు"గా వెళ్లాను. జనం దేవుణ్ణి చూడటం మానేసి ఆ కాన్వెంటు ఆమె అందమైన అన్ని భాగాలా కేసీ అదోయిదిగా చూడసాగారు. తెలుగు ప్రజలకు భక్తి ఎక్కువే మరి! తెలుగునాట సెక్సురసం డ్రెయినేజీ స్కీము లేక డేంజరుగా మారుతోందన్న మల్లారెడ్డిగారి పంక్తుల్ని మనం సులభంగా యీ సందర్భానికి అన్వయించుకోవచ్చును! *

(8 వ పేజీ తరువాయి)

ఆంధ్ర ప్రేక్షకులకు ఒక వినూత్నమయిన కానుకంటున్నారు పలువురు.

ఎస్వీ. రంగారావు, గుమ్మడి రాజబాబు రావుగోపాలరావు శేషగిరిరావు జయంతి రమాప్రభ సుభ నిర్మల మాలతి మంజుల బేబిరాణి సత్యనారాయణ ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్న యీ చిత్రానికి సంగీతం రమేష్ నాయుడు.

అరంగేట్రం పూర్తి కావచ్చింది

తెలుగు చలన చిత్ర నిర్మాణంలో ఒక ఆరోగ్యకరమైన మార్పు యీ మధ్య కనిపిస్తోంది. సాధ్యమైనంత తొందరలో చిత్రం పూర్తి చెయ్యాలన్న జిజ్ఞాస నిర్మాతలలో కనిపిస్తోంది, ఇటు నిర్మాత పెట్టుబడి, అటు డిస్ట్రిబ్యూటర్ మొత్తాలు నిరవధికంగా స్థంభించిపోకుండా సాధ్యమైనంత తొందరలో 'బాక్సాఫీస్ రిటర్న్స్' రూపంలో మళ్ళీ అందుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యమైంది నిర్మాణ కాలం కలసిరావడంలో నిర్మాణవ్యయం చాలా భాగం కలిసి వస్తుంది.

ఇదే సంకల్పంతో దాల్టన్ అధినేత శ్రీ గుళ్ళపల్లి నాగేశ్వరరావు జూన్ ఆఖరివారంలో చిత్ర నిర్మాణ కార్యక్రమం ప్రారంభించి సెప్టెంబర్ నాటికి చిత్రాన్ని దాదాపు పూర్తిచేశారు. ప్యాచ్ వర్క్ మాత్రం మిగిలింది. దర్శకులు శ్రీ పి. డి. ప్రసాద్. కడు ఉత్సాహవంతుడు.

తమిళంలో విజయభేరి మ్రోగించి, బాక్సాఫీస్ బద్దలు కొట్టిన 'అరంగేట్రం, చిత్రమిది.

*

ఎడిటర్స్ మెయిల్

సి. సుబ్బణాచారి, రాజమండ్రి

శర్మగారూ! ఈ రోజుల్లో జీవితాన్ని ఎలా గడిపితే బాగుంటుంది?

సుబ్బరంగా సంపాదించుకోండి. సుబ్బరంగా తినండి. తిన్నది అరిగేదాకా సుఖపడండి. అలసట ముంచుకొస్తే ఆదమరచి నిద్రపొండి. లేచిన తరవాత మళ్ళీ తినండి. మళ్ళీ శ్రమపడండి. మళ్ళీ నిద్రపొండి. అంతకు మించి మరోవిధంగా ఆశయాలూ ఆదర్శాలూ పెట్టుకుని ఏదో పొడిచేద్దాం అనుకుంటూ బ్రతక్కండి. యీ రోజుల్లో ఆశయాలూ ఆవకాయా అన్నవేవీ లేవు!

హిందీ నటుడు అమితాబ్ బచ్చన్‌ను జయబాధురి పెళ్లిచేసుకొంది. సరిగ్గా మన కృష్ణంరాజు రోజారమణి అలాగే వుంటారు. యిద్దరూ పెళ్లిచేసుకుంటే ఆదర్శంగా వుండదూ?

తన మొగుడు రెండోపెళ్లి చేసుకున్నాడని కృష్ణంరాజు పెళ్లాం కోర్టుకెడితే! ఇలాంటివి నేర్పకండి. అది అసలే రాజుల కుటుంబం! ఇంతకీ రోజారమణికి అప్పుడే పెళ్ళవసరమని ఎందుకనిపించింది మీకు? పెద్ద మనిషైందని విని రెండుమూడేళ్ళయింది తప్పితే మగాడు అవసరం అన్న టాక్ ఏదీ యింకా రాలేదు పరిశ్రమలో!

?రషరూ! మీ అందాల మంజులను నాకిచ్చి పెళ్లిచేసినట్టుగా యీస్టుమన్ కలర్‌లో నాకు కలవచ్చింది. నా కల నిజమౌతుందంటారా?

కాదు. మా మంజులకిప్పుడు మద్రాసు మగాళ్ళమీద మోజు తగ్గింది. కోయంబత్తూరు పోయొచ్చాక బెంగుళూరు పెద్దొంకాయలు తెగతెప్పించుకుంటోందిప్పుడు. కూరకోసం అనుకున్నాను మొదటి నాలుగు రోజులూ! తర్వాత అర్థమయింది అవి ఎక్కడ ఎంతగా ఉడికిపోతున్నాయో. నేనే పోవడం మానేశాను. మీ యీస్ట్‌మన్ కలర్ వేస్తు! మెరక వీధి బ్లాక్ అండ్ వైట్ బెటరు. సరిపెట్టుకోండి!;

కె రామారావు తెనాలి

కాగడాలో డాక్టరు కుమారస్వామి దేవర ప్రకటనలు చదివి చదివి ఆయన దగ్గరకు వెళ్లాను. ఆయన నా జబ్బు నయంకాదని చెప్పేశారు. ఏదోవిధంగా డబ్బు గుంజడానికి ప్రయత్నించకుండా వెళ్ళిన వెంటనే నిజం చెప్పేసినందుకు ఆయన్ని అభినందించుకున్నాను. కాగడాద్వారా ఆ డాక్టరు గారి అభ్యున్నతికి నా ఆశీస్సులు చెబుతారా?

ఇంతకీ మీకొచ్చిన జబ్బేమిటి? నయం కాదని చెప్పడానికి ఆయనకు దాన్ని గురించి తెలిసినదెంత? కృషిచేస్తే ప్రయత్నం కొనసాగిస్తూవుంటే కుదరని జబ్బుండదని మరోసారి వెళ్లి ఆయనకు నామాటగా చెప్పండి. కాస్త సరదా సెక్స్‌ధాటూ అలవర్చుకుంటే మీరు కుదుర్చుకోగలరు, ఆయన కుదుర్చనూగలడు!



నడుం చేతికిచ్చిన తర్వాత నా కొద్దుని తప్పించుకోలేను యే ఆడదీ. అక్కడ చెయ్యి పడ్డాక అంతిమ ఘట్టానికి ఆతృత పడుతున్నట్టే లెక్క! కాకపోతే ప్రసాద్‌బాబు లీలారాణిమీద ఎంత విజయాన్ని సాధించాడన్నదే ప్రశ్నవుతుంది! 'గీత'లో ఒక ఘట్టం!

ఎడిటర్స్ మెయిల్

ఎం. ఎస్. ఆర్. శర్మ.
విశాఖ.

భక్త తుకారాం చూడాలనుకోలేదు. మీ సమీక్ష చదివిన తర్వాత చూశాను. నాగేశ్వరావు నటనలో భక్తిగాని ఆ పారవశ్యం గాని మచ్చుకి కూడా కనబడలేదు. కథనంలో వేగం లేదు. పాటల్లో నవ్యత లేదు. కాంచన మాత్రం హైలైట్. మీరు వ్రాసిందంతా అక్షరాలా నిజం. అభినందనలు స్వీకరిస్తారా?

థ్యాంక్స్. కాని అంజలీదేవికి ఒళ్ళు మండిపోయింది ఆ రివ్యూ చదివాక. ఇన్ని సంవత్సరాల నా ఆప్యాయతకు గుడ్‌బై కొట్టేసింది. రామకృష్ణా ఫిలిమ్స్ వారి ప్రెస్ కాన్ఫరెన్సుకు స్టూడియోకు వెళ్ళిన సందర్భంగా అక్కడ యెదురైంది. మామూలుగా నేను నమస్కారం చేస్తే 'ఏడిశావులే! నీ నమస్కారాలెవడిక్కావా'లన్నట్టు సీరియస్‌గా ఓ చూపు విసిరేసి అనుకోకుండా అర్థం లేనట్టు చేతులు లేపుకుంది నమస్కరించడానికా అన్నట్టు! అంత ఆర్టిస్టుకి అంత కోపం వచ్చేస్తే యింక బ్రతికేదెలా అనిపించి నవ్వొచ్చేసింది నాకు!

29వ తేదీ ఆంధ్రప్రభ వీక్లీ 18వ తేదీకే మార్కెట్లో వుంటుంది. 5వ తేదీ కాగడా మాత్రం 18వ తేదీకి మార్కెట్టుకి వస్తుంది. కాగితం విషయంలో మీకున్న యిబ్బందులు వాళ్ళకి వుండవా?

ఇది సోషలిస్టు ప్రభుత్వం అని పదేపదే పదిసార్లు చెబుతున్నాను మీకు. పెద్ద పెద్ద పత్రికలకి ఏ యిబ్బందీ రాదు యీ ప్రభుత్వంలో. ఏజంట్లు పంపించే డ్రాఫ్టులకే మూడు రోజులు దాకా కేష్ చేతికి రాదు మాకీ నేషనలైజ్డ్ బేంకుల్లో. పెద్దవాళ్ళు కాగితాల మీద నాలుగు సంతకాలు పారేసి లక్షలకు లక్షలు అప్పులు పట్టుకుపోతారు! మనకీ వాళ్ళకీ పోలిక లేదు!!

కృష్ణ డైలాగ్ డెలివరీలో యింకా కృషిచేయాలి. స్టడీగా నిలబడాలి. ఏమంటారు?

నాగేశ్వర్రావుకో రామారావుకోచెప్పండి యిప్పుడాసలహాలు. కృష్ణ పిక్చర్లు మహామహుల్ని దిగ్భ్రాంతి పరుస్తున్నాయి. జనం మెచ్చిన డైలాగ్ కృష్ణ దిప్పుడు. ఆడపిల్లలు ఆహా అంటున్న నడక యిప్పుడతనిది. కాదంటే మంచి నీళ్ళుకూడా పుట్టవిప్పుడు మనకు!

పి. వేణుమాధవ్-సూర్యాపేట

కాగడా పత్రికను పెట్టడంలో మీధ్యేయం ఏమిటి? ఎంతవరకూ నెరవేర్చుకున్నట్టు?

ఇచ్చిన వెలకుతగ్గ కాలక్షేపం యివ్వడం నా ధ్యేయం. కాని నా ధ్యేయాన్ని శ్రీమతిగాంధీ దెబ్బతీసేసింది. నేను పదిపైసలు పెంచుకుంటూపోతూంటే ఆవిడ నాఖర్చు పదిహేను పైసలకు పెంచుకుంటూ పోతూనేవుంది. నా ఖర్చుగాని రేటుగాని ఎక్కడ ఆగుతుందో అర్థంకావడంలేదు. టైమ్ చాలక పోవడంవల్ల టైమ్‌కు రావడం లేదు పత్రిక! ఇంక ధ్యేయాల్ని గురించీ లక్ష్యాల్ని గురించీ ఆలోచనకు అవకాశమెక్కడ? ఏదో చెయ్యడం ఏదో చదవడం! అంతే; అలావుంది పరిస్థితి!

ఎన్, నరసింహమూర్తి.
బ్రాహ్మణ గూడెం.

ఆడది మగవాణ్ణి ఆకర్షిస్తున్నట్టు మగవాడు ఆడదాన్ని ఆకర్షించడానికి ఏం చెయ్యాలి?

ఆవిడ ఏ 12B బస్ ఎక్కినప్పుడో ఆ రష్‌లో వెనకాల ఎక్కి ఎక్కడా కదలడానికికూడా చోటులేని ఎడం చూసుకుని వీలైనంత గట్టిగా అదిమిపెట్టి అటూయిటూ నొక్కండి. అటోయిటో తేల్తుంది. ఆకర్షింపబడితే మధ్యలో లజ్‌లో దిగిపోవచ్చు, కావలసినన్ని లాడ్జిలున్నాయక్కడ. కాదంటేనరాసరి బీచ్‌లోనే దిగచ్చు, అయితే అలాటి చోటికి పోయేప్పుడు ఓ దుప్పటీలాటిది మోసుకుపోండి. బొత్తిగా యిసుకలో శృంగారం మంచిదికాదు!

ఎడిటర్స్ మెయిల్

పెమ్మరాజు రామకృష్ణ, ఉండి.

మా యింట్లో పెళ్ళికి మీకు శుభలేఖ పంపించాం. మీరు రాలేదు. కనీసం గ్రీటింగ్స్‌కూడా పంపలేదు. అభిమానుల పట్ల యిది మీకుభావ్యమా?

భావ్యం కాదు. నాకు తెలుసు. కాని పత్రికా నిర్వహణ అనేది—ముఖ్యంగా ఒంటిచేతిమీద — కుక్కకి పనీలేదు తీరుబడీ లేదు అన్న వ్యాపారం. ఇరవై నాలుగు గంటల్లో అరక్షణం తీరి కుండదు. అర్ధణా లాభం వుండదు. ఉదయం ఏ ఏడుగంటలకో ఏకారో ఎక్కుతాను. ఎందుకెక్కుతానో తెలియదు. రాత్రి ఒంటిగంటకు యింటికి చేరతాను. ఎందుకు చేరతానో తెలియదు. మధ్యలో అర్ధంలేని గవర్నమెంటు లెటర్స్ అరివై నాలుగూ పెంపెన్సఘలేని నా యింగ్లీషు జవాబులు ముప్పైఫైవ్ ఆరు!

శర్మాజీ! వర్షాలు బాగా పడుతున్నాయి. రోజూ ఎన్ని దుక్కులు దున్నుతున్నట్టు?

వర్షాలు గనుక నిర్మాతలకు ఔట్‌డోర్సు వుండవు. క్వీన్ ఆఫ్ క్వీన్స్‌గాని కింగ్ ఆఫ్ కింగ్స్‌గాని తెచ్చుకుని ప్రతి నిర్మాతా దర్శకుడూ నాకు పోటీగా తయారై కూర్చుంటున్నాడు. వర్షాకాలంలో ఫిలిం పరిశ్రమ రష్ టైమ్‌లో రాజమండ్రీ యిసుక వీధిలా తయారౌతుంది. నాగలి బురద మీద మోపామో లేదో 'పాసింజర్లొచ్చారు' అంటుంది బయట కూర్చున్న పిల్ల తార తల్లి! అంతే! అంతటితో అయిందేదో అదే చాలనుకుని బయటపడి పోతున్నాం!

అన్నిటికంటె అతి సున్నితమైనదేమిటి?

గోరు. 'అది పెంచద్దంటే వినడంలేదు-లోపల పుండయి పోతోంద'ని బాధ పడిందీమధ్య ఒకావిడ. గోరుతో పనేమిటి మీకు అని అడగచ్చు మీరు. శృంగారంలో పాకాలు 64 రకాలు అన్నది మీరొప్పుకుంటే అందులో గోటిపాకం కూడా ఒకటన్నది కాదనరు!

కె. పురుషోత్తమపాత్రో
విశాఖ

శర్మగారూ! మీకు సకాలానికి ఏ ఏజంటు డబ్బు పంపడంలేదో తెలియజేస్తే మేము ఆయా వూళ్లు వెళ్లి ఆయా ఏజంట్లను నిలేసి అడుగుతాం! అలాటి ఏజంట్ల పేర్లు వెల్లడిస్తారూ?

ఏజంట్లెవరూ సకాలానికి పంపడం లేదు. నాలుగు రోజులు అటోయిటో పంపించేస్తున్నారు అందరూ కూడా. ఎవరూ బాకీ మాత్రం వుండరు. చివరికి నేనే అందరికీ బాకీ తేలుతూవుంటాను. ఇంక మీరెవర్ని అడగ్గలరు? నేనెలా కుదుటపడగలను? అన్నీ సవ్యంగా సాగిపోతున్నప్పుడు కూడా కొన్ని యిబ్బందులుంటూ వుంటాయి. నేను చెప్పిందల్లా మీరు నమ్మి వూరుకుంటూ వుండాలి. తప్పదు!

కె. ఎస్. రావు, రాజోలు.

ఇదా లోకంలో ఊర్వశి ఎలావుంది? రాను రాను ఊర్వశి మరీ పనిమనిషిలా తయారౌతోంది. ఏమంటారు?

అందుకే మాయింట్లో పనిమనిషి పేరు మార్చేశాను. ఊర్వశి శారదకే వుండనియ్యి, కాని నువ్వింక శారదగా వుండడం మంచిది అన్నాను. ఒకప్పుడు శారద ఎంత బాగుండేదో ఆ ఫిజిక్‌లో ఎంత సెక్సుండేదో అలా వుంటుంది మా పనిమనిషి!

వై. కె. మూర్తి, విజయవాడ.


అరంగేట్రం తమిళ చిత్రం చూసి మన వాళ్ళు తలలు వంచుకోవాలి. ఏమంటారు?

ఏమీ ఒంచుకోనక్కర్లేదు. అరంగేట్రం మనవాళ్లూ తీశారు తెలుగులో!

ఆఖరి ట్రంపుకార్డుగా తొడలు విసిరేసి రాజసులోచన మీ ధర్మమా అని మళ్లీ తార అయిపోయింది. అలాగే సుకన్య కూడా ఏదో ఒకటి విసిరేసి మళ్ళీ ప్రముఖ తార అయి కూర్చోవచ్చుగా? సలహా చెప్పకూడదు?

విసిరెయ్యడానికి ఆవిడ దగ్గరున్నదల్లా ఒకే ఒక్కటి. అది వ్యక్తిత్వం. దాన్ని విసిరెయ్య లేకపోవడంవల్లనే వెనక్కి వెళ్లిపోయింది. విసిరేదేమైనా వుంటే విసిరెయ్యి. లేదా హాయిగా మూడు

(తరువాయి 18 వ పేజీలో)



ఎడిటర్స్ మెయిల్

(17 వ పేజీ తరువాయి)

పూటలా ఫోంచేసి విసురుకుంటూ పడుకో అని నేనే సలహా చెప్పానొకప్పుడు. తర్వాత ఆవిడ నారెండో సలహా పాటించింది. కొంతమంది అన్నారు—నువ్వో క్రాకూ ఆవిడో సెమీ క్రాకూ అని!

జమున మలయాళంలో . నటిస్తే ఊర్వశి ఎవార్డు వచ్చేస్తుందంటారా?

ఎవార్డు అనేది తేలిగ్గా వచ్చేదికాదు. జమున ఢిల్లీతో రిలేషన్స్ పెంచుకోవాలి. ఆ రిలేషన్స్ అంటూ వుండేడిస్తే తెలుగులో నటించినా తెచ్చుకోవచ్చు!

కె. వెంకటేశ్వర్రావు, కోదాడ.

అన్నిటికన్నా తియ్యనిది ఆడదాని నవ్వు. ఏమంటారు?

కేవలం నవ్వులో వుండదు తీపి. నవ్వుతున్నప్పుడు జుర్రుకోగలిగినప్పుడే తీపి! అది కూడా పలువరుస బాగుండి జీర్ణశక్తి పుష్కలంగా వున్నప్పుడే! లేదా మనం మందుకొట్టి ఆమెచేత కొట్టించక తప్పదు. అప్పుడేదీ తెలియదు!



తన ఆరోగ్యం బాగుండలేదనుకున్నా ఆమె ఆరోగ్యాన్ని సందేహించినా అది యింతవరకూ వచ్చాక రావలసిన ఆలోచన కాదు! అదీ యిదీ కారణం కాకపోతే అప్పుడప్పుడు మరో యిబ్బందికూడా వస్తూ వుంటుంది కొంతమంది మగవాళ్ళకు. 'నలిపి నలిపి విరిచి విరిచి పారేస్తాడు-తీరా అసలు విషయానికొచ్చేసరికి యీవేళ లాభం లేదు రేపొస్తాను అంటూపోతాడు' అందొకామె ఒకతన్ని గురించి మాట్లాడుతూ! హరనాథ్‌కేర్పడ్డ యింత నీరసానికి కారణమేమిటన్నది 'నిజం చెబితేనమ్మరు' చూస్తేగాని తెలియదు!

శతదినోత్సవాల్ని గురించి రోజురోజుకి నిర్వచనాలు మార్చుకుంటున్న అక్కినేని: తుకారాం సభ విశేషాలు!

(19 వ పేజీ తరువాయి)

అమ్మాలంటే మాకూ అలాంటి వార్తలు అవసరమే. కాని యిప్పుడెవళ్లూ నిజాలు బైటకు చెప్పుకోవడంలేదు. రెండుచెంబుల నీళ్ళతో అక్కడికక్కడే కడిగేసుకుంటున్నారు. శోభన్‌బాబు ఏదో పెద్దగా న్యూస్‌వేల్యూలో నిలబడతాడని అనుకున్నాం యీ మధ్య. చల్లగాజారిపోయి దెబ్బతీసేశాడు!"అన్నకాగడాశర్మథలోక్తికి పదిమందీ పగలబడినవ్వారు! దుక్కిపాటి కూడా "ఫక్కు"మనకుండా ఉండలేకపోయారు. యింక యీ టాపిక్ వదిలేద్దాం అనుకున్న తర్వాత శ్రీ దుక్కిపాటి ప్రస్తుతం తానుతీస్తున్న చిత్రం గురించీ వహిదా రహిమాన్ తెలుగులో నటించడం గురించీ ఆవిడ తెలుగు ఎలా మాట్లాడుతుందో దాన్ని గురించీ ప్రస్తావించారు. ఈ సారి సంగీతం రాజేశ్వర్రావుగారే అన్నారు!

శ్రీ దుక్కిపాటి ప్రెస్‌కాన్ఫరెన్సు జరిపిన తర్వాత ఏర్పడ మరో రసవద్ఘట్టం తుకారాం శతదినోత్సవం. ఈసందర్భంలో అక్కినేని ప్రసంగం నవరసోచితం. "శతదినోత్సవాలన్నవి మూడు సెంటర్లలో జరుపుకున్నా ఒకటే. ముప్పైఫయ్ సెంటర్లలో జరుపుకున్నా ఒకటే. క్వాలిటీ ముఖ్యంగాని క్వాంటిటీ కాద"న్నారు ఆయన. నాగేశ్వర్రావు ఎందుకిల్లా మాట్లాడుతున్నారు యీ వేళ? అన్న ఉత్సుకత బయలుదేరింది సభలో. వెంటనే సమాధానంకూడా దొరికింది. సభ ప్రారంభానికి ముందు వేదికకు సమీపంగా ముచ్చటగా కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు ఒక అరడజనుమంది పెద్దలు. నాగేశ్వర్రావు కృష్ణ ఎం. వి. యస్. చెట్టి యారూ అందులో ముఖ్యులు. చెట్టిగారు యీ చిత్రం ఎన్ని సెంటర్లలో శతదినోత్సవాలు జరుపుకుంది? అని ప్రశ్నించారు నాగేశ్వర్రావును తుకారాంగురించి!"మూడు సెంటర్లలో" అని సగర్వంగా జవాబిచ్చాడు నాగేశ్వర్రావు. మరో అయిదు నిమిషాలకు "నీ చిత్రం దేవుడుచేసిన మనుషులు ఎన్ని సెంటర్లలో శతదినోత్సవాలు జరుపుకుంటుంది?"అని ప్రశ్నించారాయన కృష్ణవైపుకు తిరిగి. "సుమారు పాతిక సెంటర్లలో" అని జవాబిచ్చాడు కృష్ణ. అంతే! వేదిక ఎక్కగానే నాగేశ్వర్రావు ప్రసంగం పై విధంగా ప్రారంభమైంది. "మూడు సెంటర్లలో చేసుకున్నా ఒకటే,ముప్పైఫయ్ సెంటర్లలో చేసుకున్నా ఒకటే"అన్నాడు! క్వాలిటీ ముఖ్యంగాని క్వాంటిటీ ముఖ్యం కాదన్నాడు ఆ మాట కొస్తే, నేను నటించిన అన్ని చిత్రాల్లోకీ యీ రోజుకీ నాకు నచ్చింది బాటసారే" అని కూడా హెచ్చరించాడు సభను;

ఆ తర్వాత నాగేశ్వర్రావు ప్రసంగం పరోక్షంగా కాగడాను దృష్టిలో పెట్టుకొని సాగింది "తుకారాంలో తుకారాంకాకుండా మారు వేషంవేసుకున్న దసరాబుల్లోడూ అప్ టు డేట్ సోషలిజం స్లోగన్సే కనిపించాయి వినిపించాయి"అన్న కాగడా సమీక్షలోని విమర్శను తూర్పార బట్టడం మొదలుపెట్టారాయన!

"ఆకాలంలోనూ కులమత వ్యత్యాసాలున్నాయి.ధనిక బీదతారతమ్యాలున్నాయి. ఇప్పుడున్న సమస్యలన్నీ అప్పుడూ వున్నాయి. వాటిని ఎలా పరిష్కరించుకోవాలో ఆ స్లోగన్స్‌కూడా ఇప్పుడున్నట్టే అప్పుడూవున్నాయి.అందుచేత తుకారాంను మోడరన్ తుకారాంలా వుంది అనుకోవడం తప్పు" అన్నారాయన! నాగేశ్వర్రావు ప్రసంగం తర్వాత నారాయణరెడ్డి మాట్లాడుతూ "తుకారాంను తుకారాం అనడం కంటే, భక్తతుకారాం అనుకోవడంకంటె కామ్రేడ్ తుకారాం అనడం సమంజసం అని చమత్కరించారు. నాగేశ్వర్రావు గట్టిగా నాలుక పీక్కుంటున్నాడా అనిపించి జనం అంతా ఒక్కసారి ఆయనకేసి చూశారు! ఒక్క శివాజీ(తుకారాంలో) వంద శివాజీలుగా మారి వీర విహారంచేసి పాతికమందిని చిత్తుగా చంపిపారేస్తాడు! తుకారాం తెల్లకాగితాల ప్రామిసరీ నోటుమీద సంతకంచేసి తనకు మాత్రమే కాగితాలు లేవన్నట్టు తాటాకులమీద కవిత్వంరాస్తాడు! ఇలాటి ఘట్టాలన్నీ నాగేశ్వర్రావు దృష్టిలో క్వాలిటీ! క్వాంటిటీకాదు!!

మొత్తంమీద శ్రీ దుక్కిపాటి ప్రెస్ కాన్ఫరెన్సూ, తుకారాం శతదినోత్సవంలో చిత్రాల క్వాలిటీమీద నాగేశ్వర్రావు నిర్వచనాలూ యిటీవలి హైలెట్స్!

Edited and Published by K. Kameswara Sarma at No. 13, Sivaji Street, T. Nagar, Madras-600017, and Printed by D. Hanumantha Rao at Kranthi Press, No. 12 Francis Joseph Street, Madras-1

హీరోలమధ్య పగలు రగలడానికి
మధ్య వాళ్ళెందరో కారణం: దుక్కిపాటి

కాగడామీద అక్కినేని దండయాత్ర!

ప్రదేళ్ళ వైరుధ్యాలతర్వాత నాగేశ్వర్రావూ రామారావూ కలిశారు. తుమ్మజిగురు పెట్టి అతికించినట్టు ఆకస్మికంగా గట్టిగా అతుక్కుపోయారు. ఇదేమిటన్నారు చాలామంది. ఎంత వింత అని ముక్కున వేలేసుకున్నారు అనేకమంది. మేమెప్పుడూ విరోధపడలేదు - ఒకరి వాదం. అసలు మేం కలవడం మీ కెవరికీ యిష్టం లేదా- మరొకరి వ్యాఖ్య! వెర్రి కుదిరింది రోకలి తలకు చుట్టమన్నట్టుగా సాగాయి అనేకానేక సభల్లో ప్రసంగాలు. పొగడ్తలు పరస్పరం 'మరీ వెర్రి' అనిపించాయి. ఆయన మహానటుడు అని యీయనంటే యీయన సినిమాలు నేను చూళ్లేదుగాని మరీ పచ్చి కుర్రాడిలా చేసేస్తున్నాడు అని ఆయనన్నాడు. 'అహో! అనుకున్నారు సదస్యులు!

అదంతా ఒక పెద్ద ఫార్సు!

విన్నవాళ్లు వెర్రివాళ్లు—

గతం తెలిసిన వాళ్లు గడుగ్గాయిలు! హీరోలు కలుసుకున్న తర్వాత కలసిపోయిన తర్వాత నాలుగైదు నెలలవరకూ అన్నపూర్ణా మధుసూదనరావుగారు ప్రెస్ కాన్ఫరెన్సూ ఏర్పాటు చెయ్యలేకపోయారు. అంతకు ముందు తరచుగా పత్రికలవార్ని ఆహ్వానించి సమావేశాలు జరిపేవారు. హీరోల కలయిక తర్వాత ఆయన ప్రెస్ కాన్ఫరెన్సులు ఏర్పాటు చేయకపోవడం గురించి అనేక మంది అనేక రకాల అనుకున్నారు. ఎలా కలిశారు? ఏమిటి కారణం? అని పత్రికల వాళ్లు అడిగి తీరతారు గనుకా, సమాధానం చెప్పడం అనేది పెద్ద సమస్య గనుకా మధుసూదనరావుగారు పత్రికలవార్ని 'ఎవాయిడ్' చేస్తున్నారు అనిపించింది. వున్నట్టుండి — ఆయన యీ మధ్య ఒక పత్రికలవారి సమావేశం ఏర్పాటు చేశారు. యీ సమావేశానికి కారణం తాను తీస్తున్న చిత్రానికి చెందిన న్యూస్ యివ్వాలనుకోవడమే అన్నారు ఆయన. పత్రికలవాళ్లు తృప్తి పడలేదు. ఏప్రశ్నలైతే వస్తాయనుకుని శ్రీదుక్కిపాటి నాలుగైదు నెలలు పత్రికలవార్ని "ఎవాయిడ్" చేస్తూవచ్చారో ఆ ప్రశ్నలన్నీ రానేవచ్చాయి. అయితే ప్రశ్నలకు మూలకారణమైన ప్రసక్తిని తెచ్చింది కూడా ఆయనే. కొన్నాళ్ళ క్రితం శ్రీదుక్కిపాటి పత్రికల వారినుంచి తప్పించుకుని తిరుగుతున్నారని శ్రీకొలను బ్రహ్మానందరావు కాగడాలో ఒక వ్యాఖ్య చేశారు. "అలా ఎందుకు రాయాలి? నేను మిమ్మల్ని ఎవాయిడ్ చేస్తున్నానని మీరనుకున్నా మీరే వచ్చి నన్ను కలుసుకోవచ్చుగా" అని ప్రశ్నించారాయన. మేమువచ్చి అడిగితే మాత్రం మీనుంచి సమర్థనలు వినిపిస్తాయే గాని సత్యాలు బయటపడతాయా అన్నది మా అనుమానం అన్నాడు కాగడాశర్మ.

పదేళ్ల హీరోల వైరుధ్యాలకు కారకులు ఆ హీరోలు కారనీ, అనేకానేక మంది అటూ యిటూ వున్న మధ్యవర్తులే అందుకు కారకులనీ సమాధానమిచ్చారు ఒక ప్రశ్నకు శ్రీ మధుసూదనరావుగారు. 'మధ్యవర్తులు పేచీలు పెడితే మూర్ఖంగా ఫాలో అయిపోవడానికి నాగేశ్వర్రావూ రామారావూ కుర్రాళ్లా? లేక వెర్రివాళ్లా?' అన్న ప్రశ్నకు ఆయన్నుంచి జవాబు రాలేదు!



వయస్సులో వున్న ఆడపిల్లకి సెక్సు ఎక్కడుంటుందన్నది అమాయకపు ప్రశ్న. చూడగలిగిన వాళ్ళకీ భుజాల నునుపుల్లోనూ సంచుల్లోనే పుష్కలంగా కనిపిస్తుంది సెక్సు. అందుకు తగ్గ విశాలమైన బలమైన వీపుకూడా వుంటే యింక చెప్పక్కర్లేదు నిండు కాలవలో బల్లకట్టు దొరికినట్టే వుంటుంది మగవాడి ప్రాణానికి. 'వింత కథ'లో!

'నేరం మధ్యలో వున్న వాళ్ళమీదకు తోసేస్తున్నారు. ఇది బాగుండలేదు. నిజం చెప్పాలంటే హీరోలకు వైరుధ్యాలు ఏర్పడ్డప్పుడు ఆ యిద్దరినీ కలపాలనుకుని శ్రీ నాగిరెడ్డీ చక్రపాణీ శ్రీధరరావూ లక్ష్మీరాజ్యం బి. ఎ, సుబ్బారావు పి. ఎ. పి. సుబ్బారావు నవయుగా వారు ఎందరో విపరీతంగా ప్రయత్నించ లేదా?' అన్న ప్రశ్నకు శ్రీ దుక్కిపాటి జవాబు ఆశ్చర్యం కలిగించింది పత్రికల వారిలో చాలా మందికి.

'నిజానికి యీ మధ్య వర్తుల్లో విరోధాల్ని పెంచాలని ఎంతమంది ప్రయత్నించారో వ్యత్యాసాలు ఎంతగా పెంచారో మీకేం తెలుసు? మాకు తెలుసు!' అన్నారాయన!

'ఆయా వ్యక్తుల పేర్లూ వాళ్ళు వ్యత్యాసాల్ని పెంచినవిధానం వివరాలూ వినవచ్చునా?' అన్నప్రశ్నకు 'యిప్పుడనవసరం — అవన్నీ యిప్పుడనుకున్నందువల్ల ప్రయోజనంలేదు'' అంటూ శ్రీదుక్కిపాటి "ఏం? యింతకీ వాళ్లిద్దరూ కలిస్తే మీకేమన్నా విచారంగావుందా?" అని ఎదురు ప్రశ్నించారు;

"మాకేమిటి విచారం? కలిసుంటే కలుసున్న వార్తలు రాసుకుంటాం, విడిపోయి వైరుధ్యాలపాలై వారిమీద మీరూ మీ మీద వారూ నిందలో అపనిందలో వేసుకుంటే అవే రాసుకుంటూవుంటాం" అన్నాడు కాగడాశర్మ.

"ఏమైనా మీరుకూడా పరిశ్రమలో నలుగురూ ఐకమత్యంగావుండాలని కోరుకుంటూవుండాలి. మీపత్రికలవాళ్లుపరస్పరం ఐకమత్యంగావుండాలని నేను ఎప్పుడూ కోరుకుంటాను'' అన్నారు శ్రీ దుక్కిపాటి. మధ్యలో యింగ్లీషు పత్రికల ప్రసక్తి వచ్చింది తమాషాగా. ఇంగ్లీషుల పత్రికలు తారలమధ్య వ్యత్యాసాలకూ వాళ్ళ నిత్యజీవిత ప్రణయగాధలకూ ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నాయి. ఎంత్తైనా మన తెలుగు పత్రికల్లో అది తక్కువే. అందుకు అభినందిస్తున్నాను అన్నారు దుక్కిపాటి "ఏంలాభం? పత్రికలు బాగా

(తరువాయి 18 వ పేజీలో)

KAGADA 1-11-'73 R. No. 8223/57 Regd. No M 7367 75 Ps.

కాగడా

స్పర్ధలకు మధ్యవర్తులే కారణం: దుక్కిపాటి
హీరోల కలయిక: అర్ధంపర్ధంలేని సమర్ధనలు:
క్రీస్తుకోరల్లో చిక్కిన కొత్త హీరో విజయచంద్ర
తడి మడిబట్టల పత్రికల్లో జ్యోతిలక్ష్మి నీతులు
ఎడిటర్స్ మెయిల్: ఘాటైన ఎడిటోరియల్:

